# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 06, ఏప్రిల్ 2026 16 పేజీలు




# కుత్తుకలపై.. కత్తులు

- ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో ఆగని లింగనిర్ధారణ పరీక్షలు
- కాసుల కోసం భూణ హత్యలకు పాల్పడుతున్న హాస్పత్రులు
- ప్రచారాలకే పరిమితం అవుతున్న అధికార యంత్రాంగం
- ముఠాలుగా ఏర్పడి డయాగ్నోస్టిక్, ప్రైవేటు హాస్పిటళ్లలో దందా
- ప్రాణం పోసుకోబోతున్న పసి కందులను చిదిమేస్తున్న నీచులు
- నగరాల్లో అడ్డగోలుగా నడుస్తున్నవి ప్రయివేట్ వైద్య నిలయాలే
- వాటాల కోసం కేటుగాళ్ళతో చేతులు కలుపుతున్న అధికారులు
- జప్తు చేసినా ప్రత్యామ్నాయ పేర్లతో నడుస్తున్న హాస్పత్రులు

**వరంగల్ క్రైం, ప్రభాతవార్త :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు రోజురోజుకు పెరిగి పోతున్నాయి. లింగ వివక్ష పేరుతో కొన్ని, అక్రమ సంబంధాలకు, తొందర పాటు నిర్ణయాలతో మరికొన్ని బ్రూణ హత్యలు వెలుగు చూస్తున్నాయి. ఇదే అధునుగా భావించిన కొన్ని ఆసుపత్రులు కాసుల కోసం కక్కుర్తి పడి ప్రాణం పోసుకోబోతున్న పసి కందులను చిదిమేస్తున్నారు. అక్రమ సంపాదనకు కొన్ని అలవాటు పడిన మరి కొన్ని హాస్పత్రుల నిర్వాహకులు పసిప్రణాల కుత్తుకలపై కత్తులతో దాడి చేస్తున్నారు. అధికార యంత్రాంగం అర కొర దాడులు నిర్వహించి కేసులు పెట్టి ఆస్పత్రులను జాప్తు చేసినా ప్రత్యామ్నాయ పేర్లతో ఆసుపత్రులను నడిపిస్తున్నారు.అధికారుల లోపంనగరంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్ ఆసుపత్రులు ఎన్ని అరాచకాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కొన్ని ఆస్పత్రులపై డయాగ్నస్టిక్ సెంటర్ లపై ల్యాబ్ లపై తూ తూ మంత్రంగా దాడులు నిర్వహించి చేతులు దులుపేసు కుంటున్నారన్న వాదనలు ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే అక్రమార్కుల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయిందని బాధిత వర్గం చెబుతోంది. విచ్చల విడిగా భూణ హత్యలు జరుగుతున్నా అధికారులు పసికందుల పాపాల్లో పాలు పంచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటున్న అధికారులు నీచులతో అంట కాగడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఘటనలు జరిగినప్పుడే హడాహుడి, హంగామా చేస్తు ఆ తర్వాత మామూళ్లకు అలవాటు పడుతున్నారని చెబుతున్నారు. జిల్లా ఉన్నత అధికారులు చొరవ తీసుకుని అన్నాధికారిక హాస్పత్రులు డయాగ్నస్టిక్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ నియంత్రణ చట్టం అమలు చేసి ప్రజా నీకానికి మేలు చేయాలనీ కోరుతున్నారు.

2 లో..



## నేటి తరానికి జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో
డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేద కుటుంబంలో జన్మించి కేంద్రమంత్రిగా, ఉప ప్రధానిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ

2 లో..






## బాధితుల ఇంటి వద్దనే ఎఫ్ఐఆర్ నమోదు

2వ పేజీలో...



**-అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లాలో 35 కేసుల నమోదు**

**-జిల్లా ఎస్పీ శబరీష్**

మహబూబాబాద్ క్రైమ్,ఏప్రిల్5,ప్రభాతవార్త: బాధితులకు సత్వర న్యాయం అందించేలా లక్ష్యంతో ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానం ద్వారా ప్రజలకు పోలీస్‌శాఖ సేవలు మరింత చేరువ అవుతున్నాయని జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. ఆదివారం ఎస్పి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితుల్లో ఉన్న బాధితులు స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా పోలీసులు స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి పిర్యాదును నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ విధానం ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో 35ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు.




## హిందూ సమ్మేళన సమితి కమిటీ ఎన్నిక



**తరిగొప్పుల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి హిందూ సమ్మేళనలలో భాగంగా తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక చెన్నకేశవ ఆలయంలో మండలప్రజలు సమావేశమై హిందూ సమ్మేళనంకోసం కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గౌరవాధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ అర్జులజ్యోతి మధుసూదన్ రెడ్డి, అధ్యక్షులుగా మాశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మడికొండ తిరుమలేష్, వెంకటేష్, చందూలాల్, జూమ్‌లాల్, ప్రధాన కార్యదర్శిగా ఆవుల శ్రీనివాస్, ఆవుల అంజయ్య, తాటి శ్రీనివాస్, నడిగోట్టు సతీష్, గాజుల యాదగిరి, ఏదునూరి కరుణాకర్, మహిళా కార్యదర్శిలుగా అంజమ్మ, సుమలత, రమాదేవి, ప్రచార కార్యదర్శిలు రాము, హరీష్, రజనీకాంత్ సభ్యులుగా రాజు, కొమురయ్య, మహేష్, సంపత్, కోశాధికారులు కౌడ లక్ష్మీనారాయణ, గోలి సతీష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ హిందూ సంస్కృతిని సంప్రదాయాలను గౌరవించడం, ఆచరించడం, హిందూ సంప్రదాయాలను పాటించే విధంగా హిందూసమితి ఏర్పాటు జరిగిందని, హిందువుల ఐక్యతను చాటి చెప్పి సమాజాభివృద్ధికి హిందూధర్మ రక్షణకు అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు మాట్లాడుతూ యావత్ భారతదేశం సంఘటితంగా ఉండి దేశ పురోగతి అభివృద్ధిలో సమితి పాల్పంచుకుంటుందని, అందులో భాగంగా మన ప్రదేశములో ఉన్న ప్రజలందరూ కులాలకు అతీతంగా అందరం ఒక్కటే అనే ఐక్యత కలిగి ఉండాలని సూచించారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం



**నర్మెట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తడంప్ ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో మాత్రమే వేయాలని నర్మెట సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్ గ్రామ ప్రజలకు సూచించారు. నర్మెట సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్ సూచనమేరకు గ్రామంలోని ఐదవ వార్డు సభ్యురాలు పులిరేణుక కనకయ్య ఆధ్వర్యంలో ఆదివారం వార్డులో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రపరిచారు. గ్రామస్తులతో కలిసి ప్రజాప్రతినిధులు స్వయంగా పాల్గొని శ్రమదానం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈసందర్భంగా సర్పంచ్ శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సంబంధిత ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన డంప్ ఏరియాలో ఏర్పాటుచేసిన



బాక్స్‌లలో మాత్రమే చెత్తను వేయాలని, ప్రతీ ఒక్కరూ తమ ఇళ్లు, ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీనివల్ల దోమలు, ఈగలు రాకుండా ఉండడంతోపాటు వ్యాధులనుంచి దూరంగా ఉంచుకోవచ్చునని వివరించారు. అనంతరం గ్రామపంచాయతీలో సిబ్బంది కొరత ఉన్నందున వార్డుసభ్యులు ముందుకు వచ్చి పనులు చేస్తున్నారని, వార్డు ప్రజలు సంతోషంవ్యక్తం చేస్తూ పులిరేణుక కనకయ్యలను ఘనంగా సన్మానించారు.

## ప్రధాన రహదారిపై ఆంజనేయస్వాముల నిరసన



**నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

మండలంలోని మహేశ్వరం గ్రామం నర్సంపేట- వరంగల్ ప్రధాన రహదారిపై అంజనేయ భక్తులు ఆదివారం ధర్నా కార్యక్రమం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మహేశ్వరం గ్రామానికి చెందిన కొంత మంది అంజనేయ భక్తులు హనుమాన్ గుడి దగ్గర విడిది చేస్తున్నారు. ఈ క్రమంలో ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గుజ్జుల మాధవరెడ్డి చెప్పులు వేసుకొని వాకింగ్ చేస్తుండగా తాము విడిది చేసే ప్రాంతంలో చెప్పులతో నడవడాన్ని వ్యతిరేకించారు. ఈ క్రమంలో మాధవరెడ్డి హనుమాన్ భక్తులను అసభ్య పదజాలంతో దూషించాడు. దీంతో తమను అసభ్యంగా తిట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని భక్తులు ప్రధాన రహదారిపై ధర్నా చేయగా కొద్ది సేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి భక్తులకు న్యాయం చేసానతనని హామి ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## బోరు మోటర్ ప్రారంభించిన కౌన్సిలర్

**నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణంలోని 29వ డివిజన్లో ప్రజలకు నీటి సౌకర్యార్థం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో గత 15 రోజుల క్రితం బోరు వేసి నేడు దానికి విద్యుత్ మోటార్ బిగించగా 29 డివిజన్ కౌన్సిలర్ వేముల సంధ్యా సాంబయ్య గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, వార్డు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తోకల శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ కోట డేవిడ్, సిపిఐ జాతీయ నాయకులు పంజాల రమేష్, మహిళలు శశిరేఖమ్మ కోట పద్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిజుల కార్తీక్ ఎండి వాజిద్ ఎండి నిజాం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ పొద్దు దినపత్రికను ఆవిష్కరించిన చైర్మన్



**నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రభృాతవార్త**

బండారి సుమంత్,మాదారపు శ్రీనివాస్,కొయ్యడ సుధాకర్,వేల్పుల ప్రణయ్ భాస్కర్ స్థాపించిన ఉద్యమ పొద్దు దినపత్రిక పేపర్ ను ఆవిష్కరించిన నర్సంపేట మున్సిపల్ చైర్పర్సన్ పెండెం లక్ష్మి రామానంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు ఎల్లప్పుడూ ప్రజల ఆశయాలను ప్రతిబింబించే విధంగా పనిచేయాలని వారు అన్నారు. ఉదయం పొద్దు దినపత్రిక నిరంతరాయంగా ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని వారి అచంచలమైన విశ్వాసాన్ని సంపాదించుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి,సమాజ అభివృద్ధిలో ఉద్యమ పొద్దు దినపత్రిక కీలక పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ పార్టీ వర్కింగ్ పంబి వంశీకృష్ణ,కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ కన్నా,నర్సంపేట మండల యూత్ అధ్యక్షులు బొంత రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు



**దుగ్గొండి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రిన్సిపాల్ అక్కపెల్లి సాంబశివుడు అన్నారు. మండలంలోని తిమ్మంపేట ఆదర్శవిద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు 30మంది టీజీగురుకుల సెట్ వ్రాశారు. అందులో 27 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో బోకేలతో సన్మానం చేశారు. విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దండు కర్ణాకర్, దండు రాజు, మచ్చిక రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

దళిత సంఘాల ఆధ్వర్యంలో డా. బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత ఎంఆర్వో కార్యాలయం ఎదురుగా దళిత ప్రజా సంఘాలు ఎంఎస్‌పి ఉద్యమ పార్టీ, ఆర్‌పీఐ, డీబీడీపీఎస్, మాలమహానాడు(జేఏసీ) ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల హక్కుల కోసం,సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడారనీ,వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. బాబూజీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, అన్ని వర్గాల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని తెలిపారు. వారు చేసిన పోరాటలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని యువత వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ముఖ్యంగా వారు దళిత బహుజనుల అభ్యున్నతికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలోగాదె వెంకటేశ్వర్లు,కల్లపెల్లి ప్రణయ్ దీప్,జున్ను సాంబయ్య,అందే రవి,ఎస్కే జావిద్, సోల్తి సాయికుమార్ గౌడ్,22వ వార్డు కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్,పెద్దపల్లి శ్రీనివాస్,కందకట్ల వీరేశం, కందిక యాకయ్య,పంబి వంశీకృష్ణ, నాగేల్లి సారంగం పాల్గొన్నారు.

### చెరువులో పడి వ్యక్తి మృతి

**గంగారం ఏప్రిల్ 5,ప్రభాతవార్త**

చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గంగారం మండలం మహాదేవునిగూడెం లో చోటు చేసుకుంది మహాదేవునిగూడెం గ్రామానికి



చెందిన బోల్లేపల్లి సారయ్య 55 శనివారం, కోమాట్లగూడెం లో బంధువుల పెళ్ళికి వెళ్లి మధ్యాహ్నం సమయం లో ఊరి పక్కనే ఉన్న పెద్ద చెరువులోని బహిరభూమికి వెళ్లి కాలు జరి చెరువులో పడ్డాడు సారయ్య కు,ఈత రకా పోవడం తో మునిగిపోయాడు ఆదివారం ఉదయం చేరు వులో మృతు దేహం కనిపించగా గ్రామస్థులు ఎస్ ఐ కి తెలుపగా ఎస్ ఐసంఘటన స్థలాన్ని చేరుకొని మృతు దేహాన్ని వెలికి తీసి పోస్ట్ మార్టన్ కు తరలించారు అనంతరం కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు పై కేసునమోదు చేసారు

# పల్లె పల్లెకు బీజేపీ జెండా పండుగ

### పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ నాగపూరి రాజమోళి గౌడ్

### నేడు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి..

### ప్రతి కార్యకర్త ఇంటిపై రెపరెపలాడాలి కాషాయ జెండా..

**కాటారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ప్రతి పల్లెకూ తీసుకువెళ్లాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి నాగపూరి రాజమోళి గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలో, కాటారం డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ కమిటీ జిల్లా కోకన్వీనర్ డాక్టర్ మొహమ్మద్ రఫీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాజమోళి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు బీజేపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త తన ఇంటిపై పార్టీ జెండాను ఎగురవేయాలని కోరారు. ఈ వేడుకలను ఏప్రిల్ 8వ తేదీ వరకు ఊరూరా ఘనంగా నిర్వహించాలని సూచించారు. పార్టీ బలంగా ఉన్న గ్రామాల్లో, బీజేపీ మద్దతుతో వార్డు మెంబర్లు, సర్పంచులు గెలిచిన చోట ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి ఆయా గ్రామాలకు ప్రత్యేక నిధులు తీసుకువచ్చేలా కృషి చేస్తామని, త్వరలోనే అటువంటి గ్రామాల్లో పర్యటిస్తామని హామీ ఇచ్చారు. మండలాల వారీగా బాధ్యుల నియామకం... పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ కోసం కాటారం డివిజన్ పరిధిలోని మండలాలకు కన్వీనర్లు, కో కన్వీనర్లను ఈ సందర్భంగా ప్రకటించారు. కాటారం మండలం కన్వీనర్‌గా బండం మల్లారెడ్డి, కోకన్వీనర్లుగా చీర్ల అశోక్ రెడ్డి, బొంతల రవీందర్ ముదిరాజ్, ఇంజమూరి సదానందం, మల్హర్ మండలం కన్వీనర్‌గా గంగాధరి సమ్మయ్య, కోకన్వీనర్లుగా వేమనూరు సతీష్ రెడ్డి, రాళ్లబండి ప్రశాంత్, మహాముత్తారం మండలం కన్వీనర్‌గా లింగమళ్ల సదువలి, కో కన్వీనర్లుగా పసుల శివ, సొట్ల అంజిబాబు. మహదేవపూర్ మండలం కన్వీనర్‌గా బొల్లం కిషన్, కోకన్వీనర్లుగా నాగుల సాయి, లింగంపల్లి జోగేశ్వర్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్, మహాముత్తారం మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ మరియు ఐదు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# మహాముత్తారం మాల కుల సంఘం పెద్దమనిషిగా పుట్టల వెంకటయ్య ఏకగ్రీవం

**మహాముత్తారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలకేంద్రంలో మాల కుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ మాల కులస్తులందరూ ఏకమై, సంఘం అభివృద్ధి కోసం నూతన కమిటీని ప్రకటించారు. సంఘం అధ్యక్షులుగా పుట్టల వెంకటయ్యను కుల బాంధవులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన నాయకత్వంలో కుల సమస్యల పరిష్కారం, సంఘటిత శక్తి పెంపొందుతుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. అధ్యక్షుడితో పాటు సంఘం బలోపేతం కోసం ఐదుగురు సభ్యులతో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నారు. లింగమల్ల శంకర్, మండల లక్ష్మయ్య, మురుకుట్ల సంతోష్, లింగమల్ల మల్లేష్, మానేటి కృష్ణస్వామిలకు నూతనంగా ఎన్నికైన పెద్దమనిషి పుట్టల వెంకటయ్యకు మరియు ఐదుగురు కమిటీ సభ్యులకు గ్రామ మాల కులస్తులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కుల సంక్షేమం కోసం, ఐక్యమత్యంతో ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీటీసీడీఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పిచర రామకృష్ణ రావు ఎన్నిక

**కాటారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఆదివారం తెలంగాణ ట్రేడ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ (టీటీసీడీఏ ) ఆధ్వర్యంలో నిర్వహించిన కీలక సమావేశంలో కార్యవర్గ ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్న పిచర రామకృష్ణ రావుని టీటీసీడీఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామకృష్ణ రావు గత కొంతకాలంగా జిల్లా స్థాయిలో కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్‌ల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ ఆదివారం ఆయనకు రాష్ట్ర స్థాయి బాధ్యతలను అప్పగించింది. రామకృష్ణ రావు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికవ్వడం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు, తోటి వ్యాపారస్తులు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఔషధ వ్యాపారుల సమస్యలు మరింత వేగంగా పరిష్కారం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన రామకృష్ణ రావుకి జిల్లా అసోసియేషన్ తరపున, మరియు వలువురు ప్రముఖుల నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.



# కాటారం డివిజన్‌లో సీనియర్ సిటిజన్స్ డేకేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి

### ఎం. రఘు శంకర్ రెడ్డి



**కాటారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** పెన్షనర్స్ మరియు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాటారం డివిజన్ కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర సీనియర్ సిటిజన్ నాయకులు, డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు మరియు విద్యా పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి ఎం. రఘు శంకర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో కాటారం రెవెన్యూ డివిజన్ స్థాయి పెన్షనర్స్ మరియు సీనియర్ సిటిజన్స్ సమావేశం సీనియర్ సిటిజన్ జనగామ కరుణాకర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో పలిమెల, మహాదేవపూర్, కాటారం, మహాముత్తారం, మలహార్రావు మండలాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎం. రఘు శంకర్ రెడ్డి మాట్లాడుతూ కాటారం డివిజన్ పరిధిలో సుమారు 450 మంది పెన్షనర్స్ మరియు వేలాదిగా సీనియర్ సిటిజన్స్ ఉన్నారని తెలిపారు. వారి శారీరక, మానసిక ఉల్లాసం కోసం, జీవన నాణ్యత మెరుగుపర్చేందుకు సీనియర్ సిటిజన్స్ రిక్రియేషన్ మరియు డే కేర్ సెంటర్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో స్థానిక శాసనసభ్యులు మరియు రాష్ట్ర సీనియర్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని డే కేర్ సెంటర్ మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో అంకమ్మ, అంకన్న, శంకరయ్య, వెంకటి, ఎం. రవి శంకర్ రెడ్డి, ఎం. రఘు శంకర్ రెడ్డి, జె. కరుణాకర్ రావు, మధుసూదన్ రావు, దామోదర్ రెడ్డి, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్..

### మహనీయుల ఉత్సవ కమిటీ కన్వీనర్ కరుణాకర్ రావు



**కాటారం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** భారత మాజీ ఉప ప్రధాని, సామాజిక విప్లవ యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కాటారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కమిటీ సభ్యులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహనీయుల ఉత్సవ కమిటీ కన్వీనర్ కరుణాకర్ రావు మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఆయన కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని, సామాజిక చైతన్యానికి నిలువెత్తు ప్రతీక అని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో ఆయన పోరాటం, అందించిన సేవలు తరతరాలకు శాశ్వత ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి అపారమని, ఆయన ఆశయాలు, ఆలోచనలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కరుణాకర్ రావు అన్నారు. ఆయన చూపిన బాటలో నడిచి సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని కుల సంఘాల నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

### జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

### ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...

### చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎస్పీ, పోలీస్ అధికారులు...

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, సామాజిక విప్లవకారుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ఆయన సేవలు వెలకట్టలేనివని స్మరించుకున్నారు. సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధన కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం దేశానికి శాశ్వత ప్రేరణగా నిలిచిందని ఎస్పీ తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని, ఆయన ఆలోచనలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, సమాజంలో సమానత్వం మరియు న్యాయం స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, ఆర్.ఐ (అడ్మిన్) రత్నం, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సమాజానికి మార్గదర్శకుడు డా.బాబుజగ్జీవన్‌రామ్

## - సమాజ మార్పుకు భాగస్వాములు కావాలి

**జనగామ టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

సామాజిక న్యాయంకోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్పనాయకుడు డా.బాబుజగ్జీవన్‌రామ్ అని, సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచిన అతడిని అనుసరిస్తూ సమాజ మార్పుకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ముఖ్య అతిథులు సూచించారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో భారత మాజీ ఉప ప్రధాని, దళితవర్గాల ఆశాజ్యోతి, డా.బాబుజగ్జీవన్‌రామ్ 119వ జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, విశిష్ట అతిథులుగా డీసీపీ రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్ హాజరయ్యారు. అనంతరం బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా



చైర్‌పర్సన్ మాట్లాడుతూ సామాజిక న్యాయంకోసం తన జీవితాన్ని అంకితంచేసిన గొప్పనాయకుడు డా.బాబుజగ్జీవన్‌రామ్ అని, దళితులహక్కులకోసం ఆయనచేసిన పోరాటం ఎనలేనిదని, ఆయనచూపిన మార్గాన్ని అందరు అనుసరించాలని తెలిపారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ అణగారిన వర్గా అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని, జగ్జీవన్ రామ్ ఆశయాలను భావితరాలకు తీసుకెళ్లాలని సూచించారు. అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్ మాట్లాడుతూ ఈరోజు ఒక గొప్పరోజు అని, సమాజంలో మార్పుకోసం తన జీవితాన్ని అంకితంచేసిన మహానుభావుడిని స్మరించుకుంటున్నామని, ఆయన జీవితం అందరికి ఒక మార్గదర్శకమని



తెలిపారు. సమాజంలో సమానత్వం సాధించడానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్‌చేసి కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో ఉత్సవకమిటీ అధ్యక్షులు గద్దర కిషోర్, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి విక్రమ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు డా.సుగుణాకర్ రాజు, డా. రాజమౌళి, జెర్రిపోతులకుమార్, రాగల్ల ఉపేందర్, గిరిమల్లె రాజు, డా.బాలాజీ, డా.రంజిత్, మోనిక, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బస్ భవన్ లో జగ్జీవన్ రామ్ జయంతి

**ఏప్రిల్ 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఆదివారం హైదరాబాద్ టిజిఎస్ ఆర్టిసి బస్ భవన్ లో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ( ఈ డి ఓ ) సి.హెచ్. వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సి టి ఎం అంచురి శ్రీధర్, ఫైనాన్స్ అడ్వైజర్ పద్మజ పాల్గొని బాబు జగజీవన్ రామ్ కి ఘనంగా నివాళులర్పించారు. వారితోపాటు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ నాయకులు బాబు జగ్జీవన్ రామ్ కి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ బట్టు రాజయ్య నాయక్, అధ్యక్షుడు దుబ్బాక యాదయ్య, ప్రధాన కార్యదర్శి కే. కృష్ణ. కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి, సికింద్రాబాద్ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, బి.బి. సింగ్, రంగారెడ్డి రీజినల్ ప్రెసిడెంట్ సూర్య నాయక్, రాష్ట్ర నాయకులు లాలయ్య, శ్రీనివాస్, బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్, రాష్ట్ర నాయకులు సుభాష్, పైనియర్ లక్ష్మి, వంగూరి హరీష్ తదితరులు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ కి ఘనంగా నివాళులర్పించారు.

## లాన్ టెన్నిస్ ఇంటర్నల్ టోర్నమెంట్ విజేతలుగా శ్రీనివాస్ ,సాత్యాకి

**ప్రభాతవార్త సుబేదారి:**

జిల్లా స్థాయి లాండ్ టెన్నిస్ ఇంటర్నల్ టోర్నమెంట్ ఆదివారం రోజు ఉదయం జెఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలోని టెన్నిస్ గ్రౌండ్స్ లో జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా రౌండ్ రాబిన్ విధానంలో నిర్వహిం చారు ఫైనల్ మ్యాచ్ లో ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి ,శివ తో శ్రీనివాస్ సాత్విక్ తలబడి హోరా హోరీగా జరిగిన ఈ మ్యాచ్ లో 64 తేడాతో సాత్విక్ శ్రీనివాస్ ల జట్టు ప్రథమ స్థానంలో ద్వితీయ స్థానంలో ఎర్రగడ్డ స్వామి శివ నిలిచారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమా నికి ఏసీపీ నరసింహారావు , హెచ్ డి టి ఏ ప్రెసిడెంట్ డాక్టర్ నల్ల సురేందర్ రెడ్డి, సెక్రటరీ ప్రొఫెసర్ ఎర్రగడ్డ స్వామి ,బాపిరాజు , సుద ర్శన్ తోపాటు హనుమకొండ టెన్నిస్ అసోసి



యేషన్ బాధ్యులు ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్ గౌడ్, తిరుపతిరెడ్డి, సీనియర్ క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని ఈ టోర్నమెంట్ ను విజయవంతం చేశారు

## డిసిసి కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి

**ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :**

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా జరిగింది. జగ్జీవన్ రామ్ చిత్రపటా నికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఇ దేశానికి జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిపిసిసి స్టేట్ సీనియర్‌ఎస్సీ విభాగం వైస్ ఛైర్మన్ పేరుమాండ్ల రామకృష్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, పీసీసీ అబ్జర్వర్ పులి అనిల్ పులి ప్రియాంక మరియు పలువురు సీనియర్



నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ నాయకులు జాఫర్, సురేందర్ రెడ్డి, మహిళా నాయకురాళ్ళు, పరకాల నియోజకవర్గం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 23న హైదరాబాదులో జాతీయ పాత్రికేయుల సదస్సు

**ఏప్రిల్ 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హైదరాబాద్ వేదికగా ఏప్రిల్ 23 మరియు 24వ తేదీల్లో నిర్వహించ తలపెట్టిన "నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా)" జాతీయ కార్యవర్గ సమావేశాలకు మరియు "రాజ్యాంగం సవాళ్లు మీడియా పాత్ర" అనే అంశంపై జరగనున్న జాతీయ సెమినార్‌కు వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని సాదరంగా ఆహ్వానించారు. ఆదివారం కుడా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు నారగానీ పురుషోత్తం మరియు యూనియన్ సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జరగబోయే కార్యక్రమ విశేషాలను మరియు



మీడియా ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లపై చర్చించబోయే అంశాలను వారికి వివరించారు.

## తండ్రిని హత్య చేసిన కొడుకులు
## వివాహేతర సంబంధమే కారణం

**రేగొండ ఏప్రిల్ 04 : ప్రభాతవార్త**



వివాహేతర సంబంధం పెట్టుకున్న తండ్రిని కొడుకులు హత్య చేసిన సంఘటన మండలంలోని రేపాక గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున జరిగింది. పోలీసుల కథనం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కుర్రే చేరాలు (55) కూలి పని చేస్తూ అదే గ్రామానికి చెందిన ఒక మహిళతో గత కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయంలో తరచూ కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో హైదరాబాదులో నివాసముంటున్న మృతుని కుమారులు కుర్రె రామ్, కుర్రే లక్ష్మణ్ లు తీవ్ర ఆగ్రహంతో గ్రామానికి చేరుకుంటారు. మహిళతో ఉండడానికి గమనించి తమతో తీసుకువచుకున్న గొడ్డలితో తీవ్రంగా దాడి చేసినట్లు సీఐ కరుణాకర్ రావు తెలిపారు. అడ్డువచ్చిన మహిళపై కూడా దాడి చేసి, మహిళ మెడలో ఉన్న బంగారం గొలుసును లాక్కొని పరారైనట్లు తెలిపారు. గాయాల పాలైన చేరాలను 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు సిఐ కరుణాకర్ రావు తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**ఏప్రిల్ 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:దేశ మాజీ ఉప ప్రధాని, భారత స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. మొదటగా హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్స్ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభ చేశారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణాన్ని తన సొంత ఖర్చులతో చేపడతానని తెలిపారు. అనంతరం అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని పాల్గొన్నారు. ఎంపి కడియం కావ్య , జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి హాజరయ్యారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ పలువురు నాయకులు ప్రసంగించారు. ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. హనుమకొండలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆయన గొప్పతనాన్ని గుర్తు చేసే అవకాశం లభిస్తుంది. ఈ విగ్రహ నిర్మాణాన్ని నేను వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుని పూర్తి చేస్తాను. మన సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగడం అవసరం. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వరంగల్ రీజనల్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి

**ఏప్రిల్ 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్ పాల్గొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ మంచి పార్లమెంటేరియన్ అని, భారతదేశ ప్రజలకు మంచి సేవలు అందించాలని, పార్లమెంట్లో తన దైన శైలిలో ప్రజా సమస్యలపై మాట్లాడి పరిష్కరించే వారిని, ము ఖ్యంగా దళిత వర్గానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రీజినల్ చీఫ్ అడ్వైజర్ ఎల్లయ్య తోపాటు, ఏవో ఆఫీస్ సూపర్నెంట్ సురేందర్, ఆర్ ఎం పి ఓ రమేష్. డిప్యూటీ ఆర్ ఎం పిఏ వీరేష్ లతోపాటు ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు, ఏవో సెక్షన్స్ సిబ్బంది, పీవో సెక్షన్ సిబ్బంది. ఆర్ ఎం ఆఫీస్ సిబ్బంది, ఇంజనీరింగ్ సెక్షన్ సిబ్బంది, సెక్యూరిటీ హెడ్ గార్డ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 05:** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11 వరకు నిర్వ హించనున్న ఆరోగ్య వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఆదివారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన విభిన్న కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమాల వివరాలు ఇలా: ఏప్రిల్ 6: ఆహార భద్రతపై అవగాహన, ఆరోగ్య నడక కార్యక్రమం ఏప్రిల్ 7: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ ఏప్రిల్ 8: సురక్షిత మాతృత్వ దినోత్సవం - శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 9: ఎయిడ్స్ అవగాహన నడక కార్యక్రమం ఏప్రిల్ 10: ఆయుష్ దినోత్సవం సందర్భంగా యోగా ప్రదర్శన శిబిరం ఏప్రిల్ 11: మందుల వినియోగంపై అవగాహన, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై కార్యక్రమాలు. వారం రోజులపాటు జరిగే కార్య క్రమాలకు సంబంధించిన బాధ్యతలను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వివరించారు. వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి హెచ్ మహేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాల్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, ఉప పోలీసు అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, జిల్లా విద్యాధికారి సిద్ధార్థ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఏటూరునాగారంలో ప్రజావాణి - గిరివాణి కార్యక్రమం

## నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పరిష్కా రానికి కీలకంగా నిలిచే ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం ఈ నెల 06వ తేదీ సోమవారం ఏటూరు నాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈసారి ప్రత్యేకంగా గిరిజన ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా ఐటీడీఏ ఏటూరునాగారంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# లక్ష్మణ్ బాబుని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు

## ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబును విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి గాని నాయకులకు కానీ లేదు అని ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని దుంపలగూడెం గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గోవింద్ నాయక్ మాట్లాడారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పై అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ విధానాలను మార్చుకోవాలని మేడారం సంఘటనలో బాలుడిని పరామర్శిస్తే రాజకీయం చేస్తాం చేస్తున్నారు అనడం వాళ్ళ తెలివి తక్కువ తనానికి నిదర్శనం కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ములుగు నియోజకవర్గ ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు ఎంత సేవ చేస్తున్నాడో ములుగు జిల్లా ప్రజాలకు తెలుసు కాంగ్రెస్ పార్టీ అందులో కొంచెమైనా సేవ చేసి మాట్లాడితే బాగుండేది అన వసరమైనటు వంటి చౌకబారు విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. కాకుల మరి లక్ష్మణ్ బాబు ములుగులో ఉండడని అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ఒకటే చెబుతున్నా హైదరాబాదులో ఉన్న ఢిల్లీలో ఉన్న ప్రజల సంక్షేమం ప్రజల కోసం పాటుపడే నాయకుడే మా కాకులమర్రి లక్ష్మణ్ బాబు అనే సంగతి గుర్తుంచుకోవాలి శవాల మీద రాజకీయం చేసేది కాంగ్రెస్ పార్టీ గాని బిఆర్ఎస్ పార్టీ కాదు ములుగు జిల్లాలో ప్రజలకు బాధ వచ్చిన పరామర్శించి వారికి నేనున్నానని ధైర్యాన్ని కల్పించేది ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాత్రమనేది గుర్తుంచుకోవాలి కాంగ్రెస్ పార్టీ చేసే తప్పిదాలను ఎత్తిచూపటమే ప్రతిపక్షం బాధ్యత అనే సంగతి కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలవకుండా



అయిపోయింది కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ చేసే తప్పులను ఎత్తిచూపి ప్రజల పక్షాన పోరాడమే మా లక్ష్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాకులమర్రి కుటుంబం ఎటురునాగారం ప్రాంతంలో 40 సంవత్సరాల చరిత్ర కలిగిన వారిని అప్పటినుంచి ప్రజాసేవలో ఉంటూ ముందుకు సాగుతున్న కుటుంబమని ఏటూరునాగారం సర్పంచ్ గా కాకులమర్రి శ్రీలత ఏటూరు నాగారం ప్రజల దీవెనలతో రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో గెలు పొందిన ఏకైక సర్పంచ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుపెట్టుకోవాలి విమర్శించేముందు ఆలోచించి విమర్శన చేయాలని అన్నారు మరొకసారి కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సూది రెడ్డి లక్ష్మారెడ్డి దుంపలగూడెం సర్పంచ్ సీతారాం నాయక్ పాపయ్యపల్లి సర్పంచ్ ధారావత్ రాకేష్ బాలాజీ నగర్ సర్పంచ్ మాలోత్ గాంధీ మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ వాగ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ.

## ఏప్రిల్ నెలంతా పంపిణీ కొనసాగింపు.

## జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశమున్న నేపథ్యంలో ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఏప్రిల్ నెలలోనే ఒకేసారి రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయనున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని తెలిపారు. జిల్లాలో దాదాపు 1 లక్ష 2 వేల మందికి పైగా కార్డుదారులకు మూడు నెలలకు సరిపడా మొత్తం 5,490 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున బియ్యం అందజేయనున్నట్లు తెలిపారు. మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేసే క్రమంలో ప్రతి కార్డుదారుడు మూడు సార్లు వేలిముద్ర ఇవ్వాల్సి ఉంటుందని, అందువల్ల పంపిణీ ప్రక్రియ ఏప్రిల్ నెల మొత్తం (30 రోజులు) కొనసాగుతుందని వివరించారు. లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందకుండా, తమకు కేటాయించిన సమయాల్లో బియ్యం తీసుకోవాలని సూచించారు.

# గ్రామీణ మహిళా వ్యాపారినిగా కాట ప్రతిభకు ఉమెన్ ఎంటర్ ప్రేన్యూర్ అవార్డు.

**మంగపేట ఏప్రిల్ 5, ప్రభాత వార్త.** మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చేందిన గ్రామీణ మహిళా వ్యాపారిని గా కాట ప్రతిభ కు ఉమెన్ ఎంటర్ ప్రేన్యూర్ అవార్డు. అందుకున్నారు. అదే విధంగా మంగపేట మండలం కేంద్రంలో టీచర్స్ కాలనీ లో నూతనంగా పి.ఎన్. డీ ఫుడ్స్ ఒ.పీ.సీ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ ప్రారంభించడం జరుగుతుందని . కంపెనీ స్థాపించుటకు ఎలీఫ్ సంస్థవారు స్టాండఫ్ ఇండియా సీడ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కంపెనీ స్థాపించుటకు గ్రామీణ పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డా. ధనసరి అనసూయ సీతక్క ఆశీస్సులు, సెర్ప్ సి.ఇ.ఓ దివ్య దేవరాజన్ ఐఏఎస్ సహకారం తో నెలకొల్పడం జరుగుతుంది. ఇట్టి కంపెనీ గ్రామీణ ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే లక్ష్యం తో, శిక్షణ పొంది న నాకు డీ.పి.ఐ. ఐ. టి రిజిస్ట్రేషన్ పొందినందుకు గాని నాకు మొట్ట మొదటి మహిళా వ్యాపారిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సెర్ప్ సి.ఇ.ఓ దివ్య దేవరాజన్ ఐఏఎస్ ఎలీఫ్ సంస్థ ఫౌండర్ రమాదేవి చేతుల మీదుగా ఉమెన్ ఎంటర్ ప్రేన్యూర్ 2026, అవార్డు ఎందుకోవడం సంతోషం గా ఉంది.. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యకరమైన ఆహారం అందించుటకు నాణ్యమైన మొలకతిన విత్తనాలు మరియు పండ్లు, జ్యూస్ డ్రై ఫ్రూట్స్ వ్యాపారమును ప్రారంబిస్తున్నాము.



# రామప్పలో ఇటలీ దేశస్తులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ను ఆదివారం ఇటలీ దేశస్తులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు తీర్థప్రసాదాలు అందజేశారు. రామప్ప చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వారికి వివరించారు. ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో వేలాదిగా భక్తులు దర్శించుకున్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, దశరథ్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# మంగపేట కార్యదర్శి సురేష్కి సన్మానం.



**మంగపేట ఏప్రిల్5, ప్రభాత వార్త.** మంగపేటలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పని చేసి బదిలీ పై వెళ్తున్న సురేష్ చేసిన సేవలను గుర్తుంచు వారికి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ నుంచి సన్మానం చేయడం జరిగినది. అయన గ్రామానికి చేసిన సేవకు స్థానికులు ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ఉపాధ్యక్షులు కష్పముకుందం, గౌరవ సలహాదారులు చాదా మల్లయ్య, కల్లెబోయిన సురేష్, సయ్యద్ బాబా, ప్రచార కార్యదర్శి గగ్గూరి మహేష్, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రతి రెవిన్యూ గ్రామంలో ఏర్పాటు చేయాలి

ఏఐకేఎఫ్ రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని రామచంద్రాపురం రెవిన్యూ గ్రామంతో పాటు దేవనగరం, సోమల తండా, మామిడి రేవు పల్లి తండా గ్రామాలలో మొక్కజొన్న రైతుల పరిస్థితిని ఏఐకేఎఫ్ రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల కల్లాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాలుగు నెలలు కష్టపడి మొక్కజొన్న పంట పండించినా గిట్టుబాటు ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) క్వింటాలుకు రూ.2400 ఉన్నప్పటికీ, బహిరంగ మార్కెట్లో మధ్య దళారులు కేవలం రూ.1800కే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. విత్తనాలు, ఎరువుల కోసం ఎకరాకు వేల రూపాయలు ఖర్చు చేసి పంట పండించిన రైతులు, అమ్మకాల సమయంలో దళారుల చేతిలో మోసపోతున్నారని ఆయన ఆరోపించారు. రైతులు అప్పులపాలవుతుంటే, మధ్య దళారులు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో సుమారు 20 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని పేర్కొంటూ ప్రభుత్వం మాత్రం తక్కువ గణాంకాలు చెబుతోందని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా మిర్చి, పత్తి పంటలలో నష్టపోయిన రైతులు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు చేపట్టారని తెలిపారు. ఈ ఏడాది కూడా మద్దతు ధర అందకపోతే రైతులు మరింత కష్టాల్లో పడతారని హెచ్చరించారు. మొక్కజొన్న కోతలు ప్రారంభమై 15 రోజులు అయినప్పటికీ



ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఆలస్యంగా కేంద్రాలు ఏర్పాటు చేస్తే దళారులే రైతుల పేరుతో లాభాలు పొందే పరిస్థితి వస్తుందని తెలిపారు. అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రతి రెవిన్యూ గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, క్వింటాలుకు రూ.2400 మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సిబ్బంది కొరత ఉంటే మార్క్‌ఫెడ్ లేదా ఐకేపీ కేంద్రాల ద్వారా కొనుగోలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల కార్యదర్శి పొర్ల కొమురయ్య, నాయకులు రాసర్ల చంద్రమౌళి, వడ్లూరి వెంకన్న, రైతులు ఆకుల కుమారస్వామి, ఏసవేన లక్ష్మణారి, బానోతు రాములు, ఒజ్జల ఐలయ్య, మొర్రి రాజు, మహిళా రైతులు రాధక్క, ఏషవేనా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎన్నో సేవలు సౌకర్యాలు అందించగలిగాం

కాట్రగడ్డ సతీష్ కుమార్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు




**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర లో పూర్వ విద్యార్థుల సంఘం సమావేశంజడ్పీహెచ్ఎస్ పసర నాగారం లో2022లో ఏర్పాటై న పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు ఎన్నో అమూల్యమైన సేవలు, సౌకర్యాలు అందించిందని, పూర్వ విద్యార్థులందరినీ ఏకతాటికి పై నిలిపిందనీ... ఆపదలో ఉన్న ఎందరో తమ మిత్రులకు మేమున్నామని సహాయ సహకారాలు అందించిందని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి అధ్యక్షులు సతీష్ కుమార్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పేదవిద్యార్థుల కోసం చేస్తున్న ఈ సేవ ఎంతో.. సంతృప్తినిస్తుందన్నారు.ఈ సంఘం 2022 ఏర్పడగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహిస్తున్నామని అందులో భాగంగా 2026 ఏప్రిల్ 14న సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలో జడ్పీహెచ్ఎస్ పసర నాగారం పాఠశాలలో చదువుకు న్న1981 82 నుండి 2017 18 సంవత్సరం వరకు గల బ్యాచులకు చెందిన పూర్వ విద్యార్థు లలో... ప్రతీ బ్యాచ్ నుండి ఒకరు చొప్పున కమిటీ సభ్యునిగా ఎన్నిక అవుతారని, కావున ఆయా బ్యాచ్ లకు సంబంధించిన పూర్వ విద్యార్థులందరూ ఈ సమావేశంలో పాల్గొనాలని తెలియజేశారు . ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి, బొబ్బక్రాంతి కుమార్ , కోశాధికారి శ్రీ బీరెడ్డి సాంబశివ ఉపాధ్యక్షులు పొదిళ్ల చిట్టిబాబు గౌరవ అధ్యక్షులు సూడి శ్రీనివాసరెడ్డి మరియు పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా లక్ష్మీదేవి పేటలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ బొమ్మ కంటి వంశావతి రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ..అంటరానితనానికి వ్యతిరేకంగా విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు చేసి జన చైతన్యం తెచ్చిన సామాజిక సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని, సుదీర్ఘ కాలం పార్లమెంటేరియన్ గా పని చేసి చట్ట సభల్లో తన సత్తా చూపిన ఆయన ఆఖరు క్షణం వరకూ దళిత జాతి సముద్ధరణ కోసమే తపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ తిరుపతి, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క భిక్షపతి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్, నక్క సాంబయ్య,గాజవేణి రమేష్ అల్లం తిరుపతి, గాజర్ల చరణ్, వెంకటేష్, అఖిల్,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యేసు పునరుత్థాన దినం

**గోవిందరావుపేట ప్రభాత వార్త.**మండలంలోని పసర గ్రామంలో మొదటి పెంతుకోస్తు ఉజ్జీవ దేవుని సంఘంలో ఆదివారం యేసు పునరుత్థాన దినం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ జ్యోతి ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా ఎస్ ఐ ఎస్ కె తాజుద్దీన్, ఎస్ ఐ సతీష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.తాజుద్దీన్ మాట్లాడుతూ, అందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసి, ఏసు ప్రవచనాలను చదివి వినిపించారు. అందరమూ కలిసి మెలిసి ఐక్యంగా ఉండాలని, చెడును విడనాడి, మంచి మార్గంలో ప్రయాణించాలని, మతాల కన్నా మంచి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం పాస్టర్ అమ్మ జ్యోతి ఈస్టర్ క్యాండిల్ వెలిగించి కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో ఉప్పు మోషే తెల్లం నోవాహు తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని పసర నాగారం సర్పంచ్ భూక్య సుమలత అన్నారు. దళిత వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలుపసర నాగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి సర్పంచ్, ఉప సర్పంచ్ సప్పిడి సంజన, అలాగే జూనియర్ అసిస్టెంట్ శ్వేత లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారం వార్త

# ఆశ్రమ బాలికల పాఠశాలను గురుకులం చేయాలి

వెంకటాపురం అర్బన్ ప్రభాత వార్త:



వెంకటాపురం మండలం చిరుతపల్లి 1 గిరిజన ఆశ్రమ పాఠశాలను గురుకులంగా చేయాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం కొమరం భీమ్ కాలనిలో ఆదివాసులతో సమావేశమై ఈ సందర్భంగా పూనెం సాయి దొర మాట్లాడుతూ. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం కేంద్రంగా చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలను గురుకులం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఉన్నత చదువులు చదవలేక చాలామంది ఆదివాసి బిడ్డలు విద్యకు దూరం అవుతున్నారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఎక్కువ ఆదివాసులు ఉంటారు కాబట్టి వారు పదవ తరగతికి పరిమితం అవుతున్నారని, ఇంటర్మీడియట్ గురుకులం చేస్తే ఆదివాసీ బిడ్డలకు ఉన్నత విద్యకు తోడ్పాటుగా ఉంటుందని అన్నారు.ఆదివాసి విద్యార్థుల భవిష్యత్తుని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వెంకటాపురం చిరుతపల్లి 1గిరిజన ఆశ్రమ పాఠశాలను తక్షణమే గురుకులంగా ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆదివాసి విద్యార్థులు పై చేయిగా నిలవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో తాటి లక్మయ్య.రాజేష్ పాల్గొన్నారు.

# కేన్ రక్షణ కోసం చర్యలు చేపట్టాలి

కేన్ సంరక్షణకు ఆశలు చిగురుస్తున్న వేళ



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** కేన్ సంరక్షణ కోసం అధికారులు చర్యలు చేపట్టాలని కేన్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ, ప్రముఖ వృక్ష శాస్త్రవేత్త, డాక్టర్ సుతారి సతీష్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా లేని కేన్ వృక్ష సంపద మన ములుగు జిల్లా పాలంపేట గ్రామ శివారులో, రామప్పకు అతి దగ్గరలో 51 ఎకరాలలో విస్తరించి ఉన్నదనీ,దాని ప్రాశస్తం దృష్ట్యా ఈ ప్రాంతాన్ని కేన్ రక్షిత ప్రాంతంగా గుర్తించినప్పటికీ, అధికారగణం రక్షణకు చర్యలు మాత్రం చేపట్టడం లేదని వాపోయారు. జనవరి 12, 2026 రోజున కొంతమంది దుండగులు కావాలని సుమారు రెండు ఎకరాల ప్రాంతంలో కేన్ ప్రాంతాన్ని తగలబెట్టినప్పటికీ, దుండగులను గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు.మళ్లీ మూడు నెలల తర్వాత ఇప్పుడు చిగురుస్తూ ఆశలు రేకిస్తున్నాయని సతీష్ ఆనందం వ్యక్తం చేశారు. అలాంటి, చాలా ప్రాముఖ్యత గాంచిన ఈ కేన్ ప్రాంతాన్ని రక్షించుకోవాల్సి న బాధ్యత ప్రతి పౌరుడు, అధికారి, రాజకీయ నాయకుల మీద ఉన్నదనీ, తెలంగాణకే తలమానికంగా మన ప్రాంతంలోనే ఉన్నటువంటి కేన్ రక్షిత ప్రాంతం చుట్టూ ఇప్పటికైనా అటవీ, రెవెన్యూ అధికారులు జిపిఎస్ ద్వారా సర్వే నిర్వహించి, కందకం తీపించి, చైన్ లింక్ ఫెన్సింగ్ ను త్వరితగతిన ఏర్పాటు చేసి, ఈ రక్షిత ప్రాంతాన్ని భావితరాలకు అందజేయాలనీ అధికారులను కోరారు.

## నారీమణులకు నైపుణ్యాల కేంద్రాలు

**ఒక్కొక్క భవనానికి రూ 10 లక్షలు**

**75 భవనాలకు రూ 7.50 కోట్ల నిధులు మంజూరీ చేసిన ప్రభుత్వం**

ఏప్రిల్ 04 హనుమకొండ కలెక్టరేట్ (ప్రభాతవార్త)

జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళల సాధికారతే లక్ష్యంగా శిక్షణ కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరీ చేసింది. పోటీ ప్రపంచంలో పురుషులకు దీటుగా మహిళలు వ్యాపార వాణిజ్య రంగాలలో రాణించాలని సదుద్దేశంతో ఉపాధి యూనిట్లతో పాటు సంఘాల అభివృద్ధి అంశాలపై గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అధికారులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే మహిళలకు మండల స్థాయిలో సరైన శిక్షణ కేంద్రాలు లేకపోవడంతో జిల్లా కేంద్రాల్లో నిర్వహించే శిక్షణ తరగతులకు హాజరవుతున్నారు. కాగా మహిళలు రెండు మూడు రోజులు పాటు శిక్షణా కేంద్రాల్లోనే ఉండి శిక్షణ పొందుతూ వస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన ప్రభుత్వం మండల కేంద్రాల్లోనే శిక్షణ కేంద్రాలను ఏర్పాటుకు కార్యచరణ రూపొందించింది. అందులో భాగంగానే వీబీజీ రామ్ (జాతీయ ఉపాధి పథకం) ద్వారా తొలుత 75 భవన నిర్మాణాలకు నిధులను మంజూరు చేసింది. ఒక్కొక్క భవనానికి 200 గజాల స్థలంలో రూ 10 లక్షల చొప్పున రూ 7.50 కోట్లను కేటాయించింది. నూతనంగా నిర్మించే భవనాల్లో సుమారు 50 మంది మహిళలు విశాలంగా కూర్చునే విధంగా నిర్మాణాల బాధ్యతలను ఐకేపీ,ఏపీఎంలు, కార్యదర్శులు,జేపీఓ లకు నిర్మాణ బాధ్యతలను అప్పగించారు. వీటితో పాటు అదనంగా మరో మూడు వర్క్ షెడ్లను కూడా నిర్మాణం చేపడుతున్నారు. ఒక్కొక్క షెడ్డుకు రూ 10లక్షల చొప్పున రూ 30 లక్షల రూపాయలను కేటాయించారు. భవనాలలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్రొజెక్టర్లు, మైకులు, సౌండ్ బాక్స్ లు, కుర్చీలు తదితర సామాగ్రిని సమకూర్చడంతో పాటు భవనాలకు రంగులు వేసేందుకు ప్రభుత్వం మరో రూ 5లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిసింది. శిక్షణ కేంద్రాన్ని అద్దెకు ఇచ్చే వేసులుబాటు శిక్షణ కేంద్రాలను ఇతరులకు అద్దెకు ఇచ్చే వెసులుబాటును కూడా ప్రభుత్వం కల్పించింది. మహిళలకు శిక్షణ తరగతులు లేనప్పుడు అద్దెకిచ్చే బాధ్యతలను ఏపీఎంలకు అప్పగించారు. ఈ క్రమంలో అద్దెకు ఇవ్వడం వల్ల మండల సమాఖ్యలకు అదనపు ఆదాయం సమకూర్చనుందనీ అధికారులు పేర్కొంటున్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న సంఘాలు(గ్రామ సమైక్యలు 397. స్వయం సహాయక సంఘాలు 11007.సభ్యులు 1,14, 426 మంది ఉన్నారు




## తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ నియామకం



దామెర ఏప్రిల్ 5,ప్రభాత వార్త

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశం మేరకు ఆదివారం దామెర మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్( టీయూఎఫ్ )మండల కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పోడిశెట్టి గణేష్, జిల్లా కార్యదర్శి ఇర్ర వడ్ల సదానందం ఆధ్వర్యంలో మండల అధ్యక్షా ఎన్నిక జరిగింది. ఈ ఎన్నిక లో అధ్యక్షుని గా పోలేపాక ఆరోగ్యం, ప్రధాన కార్యదర్శి గా గడ్డం సదానందంను ఎన్నుకోవడం జరిగింది.ఉప అధ్యక్షులుగా :కుంటమళ్ళ రాజు, తోట బాబురావు, మన్నెం ఇంద్రారెడ్డి, ఇంటికాల బాబురావు, బాగాని యాదగిరి, మీరాల రవి, కార్యదర్శిగా ఎర్రెడ్డి నర్సింహారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దామెరుప్పుల శంకర్, దామెర కుమారస్వామి, ఆత్మకూరు మండల అధ్యక్షుడు బాబుమియా, గోవింద్ అశోక్, పెరుక సత్యం, గొల్లపల్లి వేణు, దామెర మాజీ ఎం పి టీ సి నన్నెబోయిన కొమురయ్య, బత్తిని ఒడెలు, పిడుగు పెద్దులు, సింగారబోయిన బిక్షపతి, వంగ లింగయ్య, భత్తిని రాజు, పిడుగు రవి, యాదండ్ల ఐలయ్య, మేరుగు మల్లయ్య, బత్తిని పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారాముల రథోత్సవం

**భక్తుల జనసంద్రం**

**..కమలాపూర్: ప్రభాత వార్త.**



శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని కమలాపూర్ మండల కేంద్రంలో, ఆదివారం సీతారాముల రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్థానిక రామాలయం దేవాలయంలో సీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారామచంద్రుల ఉత్సవ మూర్తులను, ఊరేగింపుగా తీసుకువచ్చి, ప్రత్యేకంగా అలంకరించిన రథంపై అధిష్టింపజేశారు."రామో విగ్రహవాన్ ధర్మః" అంటే రాముడు ధర్మానికి ప్రతిరూపం. సకల లోకాలకు ఆరాధ్యుడైన శ్రీరాముడు, సకల ఐశ్వర్యాలు, సంపదలు ప్రసాదించే సీతారాముల రథోత్సవం భక్తుల జైజయధ్వానికి అంబరాన్నంటింది.రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, భక్తులు, పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులందరూ రథోత్సవం లో, సీతారామచంద్ర స్వాములను దర్శించుకున్నారు. జై శ్రీరామ్ అంటూ పనగట్ల నుండి రామాలయం వరకు భక్తులు రథాన్ని లాగారు.సీతారాముల రథోత్సవం సందర్భంగా, రామాలయం చుట్టూ ఉన్న ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు సీతారాముల దర్శనం చేసుకుని, తమ మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం సీతారాముల విగ్రహాలను, రామాలయంలోకి, తీసుకువచ్చి, ప్రత్యేక పూజలు చేసి,యధా స్థానానికి చేర్చారు. రామాలయం వద్ద ప్రసాదాన్ని వితరణ చేశారు. సీతారాముల రథోత్సవం సందర్భంగా, కమలాపూర్ మండల కేంద్రంలో భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. పోలీసులు, అధికారులు భక్తులకు భద్రత ఏర్పాట్లు చేశారు.

## గజ్వేల్ క్యాంపు కార్యాలయం పై జరిగిన దాడిని ఖండించిన దాస్యం వినయ్ భాస్కర్

ఏప్రిల్ 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్





:తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, కేసిఆర్ గజ్వేల్ క్యాంప్ కార్యాలయం పై జరిగిన దాడిని ఖండిస్తున్నానని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు. హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. అధికార పక్షంమే ప్రభుత్వ కార్యాలయాలపై దాడిని ప్రజాస్వామ్యంపై దాడిగా పరిగణిస్తున్నాం అని అన్నారు.తెలంగాణలో పక్క రాష్ట్ర తరహ ఫ్యాక్షన్ రాజకీయాలకు, దాడులకు కాంగ్రెస్ పాల్పడుతోంది, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో సైతం ఈ తరహ దాడులను చూశాం... నాడు సరైన రీతిలో సమాధానం చెప్పాం. జాతీయ రాజకీయాల్లో ముఖ్య నేతగా ఉన్న విజయన్ గారిపై మాట్లాడే స్థాయి రేవంత్ కి లేదు. కేరళలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నేను ఫ్లయిట్ ఏర్పాటు చేస్తాను.., మా తెలంగాణా కి వచ్చి 6 గ్యారెంటీల అమలు చూడమంటున్నాడు... రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీలు అమలు చేశానని చూపిస్తే నేను హనుమకొండ చౌరస్తాలో ఉరి వేసుకుంటాను అని అన్నారు. శాసనసభ, శాసనమండలిలో సభ్యుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలే కరువయ్యాయి.సభను సక్రమంగా నిర్వహించలేదు. నిన్న గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము.. రాహుల్ గాంధీ ఆఫీస్ లో మోడీ ఫోటో పెడుతున్నారా అని కాంగ్రెస్ వారిని అడుగుతున్నాను. మేడారం లో గాయపడి గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న యువన్ అనే చిన్నారి ని మేము నిన్న పరామర్శించాము. సీఎం తో సహ అందరూ మేడారం లో వాటాల కోసం మాత్రమే క్యాంపు పెట్టారు.2 టన్నుల రాయి యువన్ కాలుపై పడడడం వల్ల అతని కాలుని తీసివేశారు. నాసిరకం పనులు మేడారంలో జరిగాయి.. తక్షణం ఈ ఘటనపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి, కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు, ఇది ప్రజా పీడన లా ఉన్నది. మొగళ్లపల్లి మండలం కొక్కిశాలలో క్రేను బావిలో పడి ముగ్గురు చనిపోయారు... ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు ఒక్కరు కూడా బాధిత కుటుంబాలను పరామర్శించలేదు..ార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, ఏలిమి సతీష్, పశ్చిమ నియోజకవర్గ కన్వినర్ తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్, కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్, సీనియర్ నాయకులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నయీమొద్దీన్, సల్వాజి రవీందర్ రావు, పార్టీ డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదానంత్, పున్నం చందర్, నాయకులు పానుగంటి శ్రీధర్, జానకి రాములు, రామ్మూర్తి, సుదర్శన్, సారిక, సొరం రఘు, గండ్రకోట రాకేష్ యాదవ్, దొమకుంట్ల రాజ్‌కుమార్, పుల్లయ్య, మూటిక రాజు యాదవ్, సురాసి మహేష్, సంపతి రఘు, నవీన్, విజయ్ రెడ్డి, తక్కళ్లపల్లి వినీల్ రావు, మంద సృజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా చల్ల పంపిణీ కార్యక్రమం

**..కమలాపూర్: ప్రభాత వార్త**

.కమలాపూర్ మండల కేంద్రంలో శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని, ఆదివారం సీతారాముల రథోత్సవం సందర్భంగా త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చల్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎస్సై దిలీప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ మాట్లాడుతూ, సీతారాముల రథోత్సవం కార్యక్రమం సందర్భంగా సీతారాములను దర్శించుకోవడానికి అన్ని గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు రావడం జరుగుతుందని, ఎండ విపరీతంగా ఉన్నందున త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ వారు చల్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ వారు చేసేటువంటి ఈ సేవా కార్యక్రమం నో భక్తులు ప్రజలు వారిని అభినందించారు. ఈ సేవా కార్యక్రమం భవిష్యత్తులో కూడా కొనసాగాలని, త్రినేత్ర వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ వారికి అందరూ సహకరించాలని ఎస్సై దిలీప్ కోశారు.ప్రజలు త్రినేత్ర యూత్ అసోసియేషన్ వారిని అభినందిస్తూ, వారి సేవా కార్యక్రమాలకు సల్యూట్ చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో త్రినేత్ర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

దామెర ఏప్రిల్ 5,ప్రభాత వార్త

దామెర మండల కేంద్రంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ లో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. దామెర చర్చి నుండి బయలుదేరి దామెరగుట్ట పైన ఏసుప్రభు పునరుత్థాన గురించి పాస్టర్ కిషోర్ పాల్ పాటలతో దేవుని వాక్యమును యేసుప్రభూ మరణించి తిరిగిన లేచిన రోజు ఈస్టర్ అంటారు. టీబీసీ స్టాండింగ్ పెద్దలు తెలుగు బాప్టిస్ట్ చర్చ్ దామెర సదానందం, వేల్పుల ప్రసాద్, దామెర రవీందర్,దైనంపెల్లి రాజేందర్, వేల్పుల సంజీవ, సదిరం శంకర్, వేల్పుల బిక్షపతి, ఎడ్ల రమేష్, నక్క సుమన్,స్వామి,బాబు,వేల్పుల సన్నీ, ఎడ్ల కుమార్, రాజు, దామెర సతీష్,కమ్మరి సురేష్ మరియు స్త్రీలూ పెద్ద సంఖ్యలో ఈస్టర్ వేడుకలు జరుపుకోవడం జరిగింది.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**మాడుగులపల్లి, ఏప్రిల్ 05ప్రభాత వార్త**

**మాడుగులపల్లి, ఏప్రిల్ 05ప్రభాతవార్త**

పంచాయతీ కార్యాలయం లో,ఆయన చిత్ర పటానికి పూల మాలవేసిన సర్పంచ్ ఆరూరి నరేష్. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీహార్ రాష్ట్రం లో జన్మించిన జగ్ జీవన్ రాం, 1935 సంవత్సరంలో దళితుల అభ్యున్నతి కోసం "ఆల్ ఇండియా డిప్రెసెస్ క్లాస్ లీగ్" ను స్థాపించి అనగారిన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని, భారత ప్రభుత్వం లో, మొదటి ఉప ప్రధానిగా,రక్షణ మంత్రి గా,వ్యవసాయమంత్రి గా, కార్మిక శాఖ మంత్రి పని చేశారని, ఆయన కూతురు మీరాకుమార్ కూడ, లోక్ సభ స్పీకర్ గా దేశ ప్రజలకు సేవలందించారని తెలిపారు. వారి వెంట ఉప సర్పంచ్, పంచాయతీ కార్య దర్శి షేక్ ఖాసీం,పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

## దళిత సాధికారతకు ఆయన కృషి చిరస్మరణీయం

వర్ధన్నపేట/ఏప్రిల్ 05 ప్రభాత వార్త

భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత పులి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వర్ధన్నపేట మండలం ఇల్లంద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం మాజీ పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా, సర్పంచ్ బేతి సాంబయ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు అనేకం అని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, ముఖ్యంగా దళితుల హక్కుల కోసం జగ్జీవన్ రామ్ పోరాడిన తీరు ఆదర్శనీయమని వారు దేశ రక్షణ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా ఆయన చూపిన చొరవ వల్ల దేశం ఆహార స్వయంసమృద్ధిని సాధించిందని, హరిత విప్లవంలో ఆయన పాత్ర మరువలేనిదని గుర్తుచేశారు. నేటి యువత జగ్జీవన్ రామ్, అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడుకాదని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాజిక న్యాయానికి నిలువుటద్దమని ఆయన వేసిన పునాదులే నేడు దళిత, గిరిజన వర్గాల రాజకీయ ఎదుగుదలకు మార్గదర్శకాలుగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుల్ల కుమారస్వామి, యువజన సంఘం అధ్యక్షుడు జోగుల సంపత్, వార్డు సభ్యులు తాండ్ర మైభా రాజేందర్, తుల్లా శైలజ అనిల్, అందే వసంత కృష్ణమూర్తి యువజన సంఘం సభ్యులు మల్లెపాక రాకేష్, తాండ్ర హరీష్, చిన్నపెల్లి శ్రీకాంత్, కుల పెద్దలు మల్లెపాక ఐలయ్య, తాండ్ర స్వామి, ఎల్లయ్య, దుప్పెల్లి పోషయ్య, బాబు, తాండ్ర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేటలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

వర్ధన్నపేట/ఏప్రిల్ 05 ప్రభాత వార్త

భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలు వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో అత్యంత ఘనంగా జరిగాయి. వర్ధన్నపేట మహనీయుల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాస్ అధ్యక్షులు జన్ను రాములు మాదిగ హాజరై, జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి గ్రామంలో, మండలంలో జిల్లా కేంద్రాలలో ఆయన జయంతి ఉత్సవాలను అధికారికంగా, ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకల్లో వర్ధన్నపేట మండలం మహనీయుల కమిటీ ఛైర్మన్ మారపెల్లి ఎల్లయ్య మాదిగ, వైస్ ఛైర్మన్ కంజర్ల మహేష్ మాదిగతో పాటు పలువురు దళిత సంఘాల నాయకులు మరుపట్ల అంజయ్య మాదిగ, ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ముత్యాల మల్లేశం మాదిగ, అధికార ప్రతినిధి బిర్రు బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు చాడ కరుణాకర్ మాదిగ, కట్ర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యాల మహేందర్ మాదిగ, ముత్యాల సంజీవ, ఎర్ర ప్రేమ్, రాజ్, కొండేటి సంపత్, రాజు, తుళ్ల రమేష్, కొండేటి సురేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలను కొనసాగించాలి.జక్కి అనిత శ్రీకాంత్

వర్ధన్నపేట/ఏప్రిల్ 05 ప్రభాత వార్త

వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని దళిత బాంధవుడు



బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ దళితులకు అణగారిన వర్గాలకు వారి హక్కుల కోసం నిరంతరము పార్లమెంటులో మాట్లాడి వారి సంక్షేమాలకు అనేక పథకాలు రచించిన స్వతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు ఆయన జీవితం అందరికీ ఆదర్శం నేటి రాజకీయాల్లో నేటి రాజకీయాల్లో దళితుల అభ్యున్నతికి కారకుడైన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్ కారోబార్ బిర్రు సుధాకర్, పోలసాని సుభాష్ రావు, గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

వర్ధన్నపేట/ఏప్రిల్ 05 ప్రభాత వార్త

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రం, ఇల్లంద గ్రామంలో ఆయన విగ్రహాలకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆయన సతీమణి ఏలీషా



తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశ రక్షణ మంత్రిగా, ఉప ప్రధానిగా అద్భుత సేవలు అందించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఫైలుపై ఆయన కుమార్తె మీరా కుమార్ స్పీకర్‌గా సంతకం చేయడం చారిత్రాత్మకమని, ఆ సెంటిమెంట్ ఎప్పటికీ నిలిచిపోతుందని పేర్కొన్నారు. 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు

# దేశానికి ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్

వరంగల్ సిటి ఏప్రిల్5 ప్రభాతవార్త

దేశానికి ఆదార్శప్రాయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని సారన్న మాదిగా అన్నారు. వరంగల్ శాంతినగర్ లో మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలకు టి వరంగల్ జిల్లా ఇన్చార్జి దాసారపు సారన్న మాదిగ హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు. భారతదేశ చరిత్రలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావులలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒక్కరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ బేధాలను కొనియాడారు. అనంతరం అతనికి భారత రత్న పురస్కారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.






# రాంపూర్ గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవానికి అందరూ ఆహ్వానితులే గ్రామ సర్పంచ్ రడం భరత్.

గీసుగొండ ప్రభాతవార్త .

గీసుగొండ మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీ నూతన కార్యాలయము నిర్మించబడినది. ఈ భవన ప్రారంభోత్సవానికి గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మండలములోని అధికారులు, అన్ని గ్రామాల సర్పంచ్ మిత్రులు ప్రారంభోత్సవానికి విచ్చేయవలసిందిగా రాంపూర్ గ్రామ సర్పంచిగా మనసు పూర్తిగా ఆహ్వానిస్తున్నాను. ఇదే మా గ్రామ ప్రజల ఆహ్వానంగా కూడా భావించగలరు. నేడు ఏప్రిల్ 6 సోమవారం ఉదయం 11 గంటలకు జరగబోయే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానితులందరూ సకాలంలో విచ్చేయాలని కోరుచున్నాను. ఈ సంతోషకర మైన ఉత్సవంలో అందరూ పాలుపంచుకొని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి స్తున్నాము.



# కెనాల్‌లో గల్లంతైన కేయూ బీటెక్ విద్యార్థి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీకి చెందిన ఇంజనీరింగ్ కాలేజ్ అండ్ టెక్నాలజీ, కో-ఎడ్యుకేషన్ కాలేజీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న భూక్యవాసు ఇంజనీరింగ్ కాలేజీ వెనుక వైపుగల ఎస్ఆర్ఎస్పి కెనాల్‌లో ఈత కు వెళ్లి గల్లంతయ్యాడు. డోర్నకల్ ప్రాంతానికి చెందిన భూక్యవాసు ఇద్దరు స్నేహితులతో కలిసి ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు సమాచారం. విద్యార్థి గల్లంతైన విషయాన్ని తెలుసుకున్న వెంటనే యూనివర్సిటీ అధికారులు కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు, సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకు వాసు ఆచూకీ లభించలేదు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.



# భవిష్యత్ తరాలకు బాబు జగ్జీవన్‌రాం వారసత్వం స్ఫూర్తి

## - కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :

భారతరత్న బాబూ జగ్జీవన్ రాం ఆలోచనలు, వారసత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తాయని కేయూ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.కె.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. విశ్వవిద్యాలయం ఎస్సీ/ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో శనివారం సెనేట్‌హాల్‌లో నిర్వహించిన బాబూ జగ్జీవన్ రాం 119వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రాం సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభివృద్ధికోసం చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఆయన జీవితం, సిద్ధాంతాలు యువతకు ఆదర్శమని, విద్యార్థులు వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఎన్ఐటీ వరంగల్ రసాయనశాస్త్ర విభాగానికి చెందిన ప్రొ.డి.కాశీనాథ్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజానికి సేవచేసే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా డా.బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు గ్రామాల్లో డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం భారత మాజీ ఉపప్రధాని, దళితవర్గాల ఆశాజ్యోతి, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లాకేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథిగృహం వద్దగల ఆయన విగ్రహానికి మునిసిపల్ ఛైర్‌పర్సన్ కడకంచి బాలమణి,



డీసీపీ బి.రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు సమర్పించారు.అదేవిధంగా ఏసీపీ పండరి చేతన్ నితిన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి విక్రమ్, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఇతర అధికారులు, షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, ఎస్సీ సంక్షేమ శాఖసిబ్బంది తదితరులు కూడా డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**– బచ్చన్నపేటలో..:**

మహనీయులు, భారతదేశ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత ఉపప్రధాని, సామాజిక న్యాయంకోసం



జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు ఆదివారం బాబు జగజీవన్ రామ్ పోచన్నపేట సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానికంగా పోచన్నపేటలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో బిఆర్ఎస్ సొసైటీ కమిటీ సభ్యులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని ముందుగా మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ దేశ అభివృద్ధికి



దళితుల హక్కుల పరిరక్షణకు చేసిన కృషి అమోఘనీయమని కొనియాడారు. భారతదేశానికి ఎన్నో సంఘసంస్కర్త సంస్కరణలు చేపట్టి దళితజాతికి ఆదర్శంగా దిక్సూచిగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయన చేసిన సేవలను, ఆయన ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అతిథులు గ్రామసర్పంచ్ ఎండి ఫిరోజ్, ఉపసర్పంచ్ జంధ్యాల ఉమేష్‌చంద్ర, నాయకులు కొయ్యడి శ్రీనివాస్, రామిని మదన్, చింతపండు ఆంజనేయులు, గూడ సిద్దారెడ్డి, పోతులరాములు మహనీయుడి ఫోటోకి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో ఈర్ల శివరాములు, కొక్కలకొండ బాబు, జుకంటి కిష్టయ్య, వార్డ్ మెంబర్లు, శ్రీపతి చిరంజీవి, జుల్ల నర్సింహులు, అరె సతీష్, పోతుగంటి ప్రకాష్, ప్రధాన పార్టీల నాయకులు, కులపెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని జయంతి వేడుకలు విజయవంతం చేశారు.

**– కొడకండ్లలో..:**

భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి అని రామవరం గిరిగాని క్రాంతి కుమార్, కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకొని కొడకండ్ల మండలకేంద్రంతోపాటు రామవరంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం కృషి చేశారు. కార్మికులు, కర్షకుల సంక్షేమంకోసం ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ షన్ను, వార్డుసభ్యులు స్వప్న వెంకన్న, ఎదుల నవీన్, ప్రేమలత ధర్మేందర్, అందాలు వెంకన్న, ఎఫ్ఏ జంగిలి సురేష్, రామవరం వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**– నర్మెటలో..:**

నర్మెట మండలకేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. నర్మెట్ట మండలకేంద్రంలోని జగ్జీవన్‌రావు విగ్రహానికి సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్, ఉపసర్పంచ్ కొలెపాక స్వామి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ యూత్ అధ్యక్షులు బండ విజయ్, అంబేద్కర్ అధ్యక్షులు గద్దం శ్రీకాంత్, వార్డు సభ్యులు కొలెపాక యాదగిరి, చెప్యాల మహిపాల్‌రెడ్డి, యూత్‌సభ్యులు గద్దం మల్లేష్, ఖాతా పవన్‌కళ్యాణ్, ఏనుగుల వెలగిని, గద్దం సురేష్, పులిరాజు, కొలెపాక రజనీకాంత్, చెప్యాల విజయ్, ఏనుగుల రజనీకాంత్, కొలెపాక రామకృష్ణ, ఏనుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నివిధాలుగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

## – బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలలో ఒక్కటి కూడా నెరవేర్చలేదని, అన్నివిధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. ఆదివారం బీజేపీ జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్–2026కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు హాజరయ్యారు. ఈసందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ఒక్కటికూడా నెరవేర్చలేదని, అన్నివిధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కేరళకు ముఖ్యమంత్రి ప్రచారానికి వెళ్లి తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని అబద్దాలు



చెబుతున్నారని, దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీకి డబ్బులు ఇస్తుంది తెలంగాణ రాష్ట్రమేనని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి పేరుకపోయిందని, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తెలంగాణలో ఎవ్వరూ కూడా తృప్తిగా లేరని ఆరోపించారు. ప్రపంచంలో అన్నిదేశాల ప్రజలు యుద్ధాలతో ఇబ్బందిపడుతున్నారని, కానీ మోడీ నాయకత్వంలో మన దేశంలో మనం ప్రశాంతంగా ఉన్నామని సూచించారు. ఐతే దేశంలో ఏ కొరత లేకున్నా గ్యాస్ కొరత, పెట్రోల్ కొరత ఉందని కాంగ్రెస్ ఫేక్ ప్రచారం చేస్తుందని విమర్శించారు. ఇక రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా బీజేపీ పార్టీ ఒంటరిగానే పోటీచేస్తుందన్నారు. లాక్‌డౌన్‌లు, బ్రేక్‌డౌన్‌లు ఉండవని, ఏపార్టీతోను మా పార్టీ పొత్తుపెట్టుకోదని స్పష్టం చేశారు. పార్టీలో పోటీచేసి ఓడిన ప్రతీ ఒక్కరికి కూడా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సమావేశంలో బీజేపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనగామ వార్త



## విజయవంతంగా తెలంగాణ రన్నర్స్ ప్రోమో రన్





జనగామ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :

తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని బతుకమ్మకుంట నుండి శామీర్‌పేట్ వరకు 2కె, 5కె, 10కె ప్రోమోరన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దాదాపు 400మందికి పైగారన్నర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీసీపీ సీతారాం నాయక్, జనగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, పట్టణ సీఐ సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా





వారు మాట్లాడుతూ యువత సమాజంలో మద్యం, మాదకద్రవ్యాలు (గంజాయి) వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం కార్యక్రమానికి సహకరించిన ఎస్‌పీఆర్ పాఠశాల యజమాన్యంతోపాటు తాజ్ హోటల్ యజమాన్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పలు స్వచ్ఛంద సంస్థలు అవంతిక క్రస్సర్స్ శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ రన్నర్స్ సభ్యులు హరీష్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ కీర్తి వీరేందర్, కౌన్సిలర్ బాల భరద్వాజ్, పాముకుంట్ల ప్రసాద్, కె.వి.ఎల్.ఎన్‌రెడ్డి, రామేశ్వరచారి, మంగళంపల్లి రాజు, పిట్టల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పడమటికేశ్వాపూర్‌లో వైభవంగా దుర్గామాత పండుగ



బచ్చన్నపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం పడమటికేశ్వపూర్ గ్రామంలో దుర్గామాత పండుగను ఆదివారం గ్రామస్థులందరూ కలిసి అత్యంత వైభవంగా జరుపుకున్నారు. దుర్గామాత పండుగ అనంతరం పడమటికేశ్వపూర్ మాజీ సర్పంచు గిద్దెల రమేష్ ఏర్పాటు చేసిన సామూహిక విందుకు ప్రముఖులు, అతిరథ మహారథులు హాజరైయ్యారు. పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో బంధుమిత్రులతో కలిసి విందులు ఏర్పాటు చేసుకున్నారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు సభ్యులు గిద్దెల రాజు, పదవ వార్డు సభ్యులు బరుగు మంజుల, దుర్గమ్మ గుడి ఆలయ కార్యనిర్వాహకురాలు గిద్దెల పుష్ప, నాయకులు అఖిల్, మాల నాగరాజు, గని, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు పెద్ది మాట ఇచ్చి మోసం చేశాడు

**-చేతి పంపులు వేయించిన అందని బిల్లులు**

**-పెద్ది మూలంగా రూ.10కోట్ల నష్టం**

**-న్యాయం చేయాలని బాధితుల ఆవేదన**



చెన్నారావుపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

నాడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి తాము బోరు పంపులు వేయిస్తే బిల్లులు ఇప్పించక తమను నిండా ముంచాడని నర్సంపేటకు చెందిన బాధితులు వీరమల్ల మోహన్‌రెడ్డి, వీరమల్ల వెంకటరెడ్డి, వీరమల్ల జ్యోతితో పాటు మరికొంత మంది ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో తమకు జరిగిన అన్యాయంపై పెద్ది చిత్రపటానికి సంబంధించిన ఫ్లెక్సీలను ప్రదర్శించి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. 2016-17 సంవత్సరంలో పెద్ది సివిల్ సప్లయ్ చైర్మన్‌గా ఉన్న హయాంలో శ్రీలక్ష్మి బోర్‌వెల్స్ పేరా తాము బోరు పంపులు వేయించామన్నారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా అప్పుడు పెద్ది ఊరురా తిరిగాడన్నారు. గ్రామాల్లో మంచినీటి సౌకర్యాన్ని మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఆయన హామి మేరకే తాము నర్సంపేట, చెన్నారావుపేట, ఖానాపురం, నెక్కొండ మండలాలకు కలిపి 142 బోరు పంపులు వేయించామన్నారు. మొత్తం 93లక్షలు రావాల్సి ఉందన్నారు. వాటికి వడ్డీలు చెల్లించలేక ఉన్న ఆస్థులు అమ్ముకోవాల్సి వచ్చిందన్నారు. పదేండ్లు గడిచి పోయాయని, తమ కుటుంబం రూ.10కోట్లకు పైగా నష్టపోయి తమకు ఆత్మహత్య శరణ్యంగా మారిందన్నారు. దీనిపై నాటి ముఖ్యమంత్రి మంత్రులను కలిసి విన్నవించుకున్నామన్నారు. అయినప్పటికి మాజీ ఎమ్మెల్యే ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా తమ కుటుంబ దుస్థితికి స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

**-బోరు పంపులు వేయించింది నిజమే...**

పెద్ది హయాంలో మండలంలో బోరు పంపులు వేయించింది నిజమే అని మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు ఉన్నాయన్నారు. సకాలంలో బిల్లులు వస్తే ఇంత నష్టం జరిగేది కాదన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సుమారు 8 కోట్ల సీడీఎఫ్ నిధులు రద్దయి పోయాయన్నారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో రావుల తిరుపతిరెడ్డి, రాదారపు పుల్లారెడ్డి, ఎడ్ల రాజిరెడ్డి, ఎనగందుల నర్సిరెడ్డి, శివ, మారెల్లి కుమారస్వామి, బొంత సారయ్య, మారెల్లి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం





దుగ్గొండి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఆదివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను మధ్యవర్తుల వద్దకు వెళ్లి అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ.2400 అందిస్తుందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్తను నిరంతరం సైనికుడిలా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పొగాకు శోభారాణి, వెంకటేశ్వర్లు, ఎంఆర్వో ముస్కు సమ్మక్క, నర్సంపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ హింగె రామారావు, ఆర్ఐ రాంబాబు, ఈవో రమేష్, నాయకులు హింగోలి రాజేశ్వర్‌రావు, వేముల ఇంద్రదేవ్, గోగుల శ్రీనివాస్‌రెడ్డి, కామ శోభన్‌బాబు, తిరుపతి, దంజ్యానాయక్, చుక్క రమేష్, రాస చేరాలు, చెన్నూరి కిరణ్‌రెడ్డి, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, బండారి రమేష్, బూర హేమచందుగౌడ్, గోడ రవీందర్, నాగరాజు, రొట్టె రమేష్, సౌడారపు బాలయ్య, కొలగాని రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



నెక్కొండ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

తాల్లూరి లక్ష్మయ్య, ఈదునూరి లింగయ్యలు అనారోగ్యంతో మృతిచెందగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడి వారి పార్థివదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారితో పాటు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, సర్పంచ్ హరిప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమల్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, చల్ల శ్రీపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొనిజెటి బిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, తాల్లూరి నర్సింహా స్వామి, దొడ్డ విజయ్, నంగునూరి భాస్కర్ రావు, నంగునూరి శివయ్య పార్థివదేహానికిసందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



నెక్కొండ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

౧ తాళ్లూరి లక్ష్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం గటిక అజయ్ కుమార్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్యలు పరామర్శించి పూలమాల వేసి నివాళ్లరినపంచారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్,కారింగుల సురేష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ సరోజహరికిషన్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, సీతారాంపురం సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బొల్లెబోయిన విరస్వామి,మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన వీరభద్రం,లింగ్య నాయక్,మాజీ సర్పంచ్ బాధవత్ స్వరూపరవి,రామాలయం మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం,ఈదునూరి వెంకన్న,ఈదునూరి దిలీప్, వినయ్, రేగుల అశోక్ గంద్రకోట నరేందర్,మాతంగి కిషోర్,మూడు శ్రీను, మార్క వెంకటేష్, కందిక శ్రీను, ఆకులపల్లి నరేష్, అభి యాదవ్ తదితరులు ఉన్నారు.

# నర్సంపేట వార్త

## పది నుంచి క్రికెట్ పోటీలు



చెన్నారావుపేట, ఏప్రిల్ 5, ప్రభాతవారనత

చెన్నారావుపేట మండల కేంద్రంలో ఈ నెల 10 నుంచి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం మాట్లాడుతూ రాజీవ్‌నగర్ కాలనికి చెందిన బర్ల దేవదాసు ఇటీవల మృతిచెందిన నేపథనయంలో ఆయన స్మారకార్ధం కుమారుడు బర్ల శ్రీకాంత్ ఆర్థిక సహాయంతో టీ-10 క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగల యువకులు పూర్తి సమాచారం కొరకు 8186065663, 6281678563 నెంబర్లను సంప్రదిచాలన్నారు. ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు సాదు నర్సింగరావు, మాజీ అధ్యక్షులు జంగిలి కిరణ్, మాదాసు ప్రవీణ్, ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్, బర్ల కార్తీక్, సతీష్, ఈశ్వర్, ప్రవీణ్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలు



చెన్నారావుపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

ఈస్టర్ పర్వదిన వేడుకలను క్రైస్తవ మతస్థులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. యేసుక్రీస్తు సిలువ వేయబడి తిరిగి వచ్చిన రోజున ఈస్టర్ డేగా జరుపుకుంటారు. ఈ వేడుకను పురస్కరించుకొని మండలంలోని కోనాపురం గ్రామంలో రన్‌ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. అలాగే జేడీఈఎం బాప్టిస్టు చర్చి ఫాస్టర్ ఎబినేజర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించారు. చెన్నారావుపేటలోని సెయింట్ జాన్ చర్చిలో రెవ.ఈ.సహోదర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయా చర్చిల్లో ఈస్టర్ పర్వదినాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొమ్మాలు, స్వామి, అశోక్, నగేష్, రాజు, భాస్కర్, అనిల్, రాజన్, మహేందర్, రాజేష్, మాణిక్యం, రవి, మల్లేషం తదితరులు పాల్గొన్నారు. చెన్నారావుపేటలోని సెయింట్ జాన్ చర్చిలో అమ్మగారు ఈ.స్వప్న, పాస్టేట్ సెక్రటరి శ్రీనివాస్‌రెడ్డి, బండారి బిక్షపతి, జ్యోతి, స్త్రీల మైత్రి సెక్రటరి బండారి సవిత, రవీందర్, కన్నం భాస్కర్, రంజిత్, హనోక్, అంజలి, మంజుల, శ్రీలత, భాగ్యలు పాల్గొన్నారు. అలాగే మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో గల పునీత రాయప్పస్వామి దేవాలయంలో ఈస్టర్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వీరితో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గల చర్చిలలో క్రైస్తమ మతస్థులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## ఆర్టీసి కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ఆర్టీసీ కార్మికుడు అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని ఆర్టీసి గౌడ పరపతి సంఘం అధ్యక్షులు వేముల రవి ఆధ్వర్యంలో 60 వేలను అందించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాలంగా మృతిచెందిన రాజ్‌కుమార్ కుటుంబాన్ని మేనేజ్మెంట్, బిజినెస్, రవాణా మినిస్టర్ పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ పరపతి సంఘం సభ్యులు చీకటి వెంకన్న, మచ్చిక మల్లికార్జున్, బండి బాబన్న, సరిత గౌడ్, గౌడ సభ్యులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప గొప్ప యోధుడు బాబు జగ్జీవన్ రామ్.

### ఏవైఎస్ రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య.

**చిట్యాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో ఏ వై ఎస్ మండల అధ్యక్షుడు కన్నే యుగేందర్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య లు హాజరై మాట్లాడారు. బాబు జగ్జీవన్ రామ్ లో ముఖ్య భూమిక పోషించినట్లు తెలిపారు. భారతదేశ తొలి మాజీ ఉప ప్రధానిగా పనిచేసి గొప్ప సేవలు అందించారని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసినట్లు కొనియాడారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమన్యాయం జరగాలని ఉద్యమించిన గొప్ప దర్శానికుడు బాబు జగ్జీవన్ రామ్ అని గుర్తు చేశారు.



ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ దబ్బేట రమేష్, అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, మండల ఉపాధ్యక్షులు దూడపాక సరోత్తం, 12వ వార్డు సభ్యుడు శనిగరపు మొగిలి, అంబేద్కర్ వాదులు పాముకుంట్ల చందర్ , ఆరెపల్లి నరసింహ రాములు, దబ్బేట రవి, తదితరులు పాల్గొన్నారు.

## కాకులమర్రి లక్ష్మణ్ బాబును విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకుడు ఇరుస వడ్ల వెంకన్నకు లేదు

### తాటి కృష్ణ.

**మంగపేట ఏప్రిల్5, ప్రభాతవార్త.** ఆదివాసి బిడ్డను పరామర్శిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారు మేడారంలో ఏ అవినీతి జరగకపోతే బేషారత్తుగా సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేయాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. మేడారం ఆదివాసి బిడ్డ పూజారి రానా రమేష్ కుమారుడు యావన్ కాలు తీసివేయగా ఆ బాలుడిని పరామర్శించడం తప్ప బిఆర్ఎస్ పార్టీ బాలుడు విషయంలో రాజకీయం చేస్తుంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించడం ఎంత వరకు సమంజసం సంఘటన జరిగి ఎన్ని రోజులైనా కూడా ఎందుకు ఆ బాలుడిని మంత్రి సీతక్క పరామర్శించ లేదు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు పరామర్శించి ఆ కుటుంబానికి న్యాయం చేసామని ఎందుకు చెప్పుకోలేదో సూటిగా తాటి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకుల్ని విమర్శించారు. మా జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబుకి బాలుడు విషయంలో రాజకీయం చేయాల్సి న అవసరం లేదు రానా రమేష్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన వ్యక్తి అని తెలిసినా కూడా బాలుడు యొక్క పరిస్థితిని తెలుసుకొని చెల్లించిపోయి పరామర్శించడానికి వెళ్ళాడు తప్ప రాజకీయం చేయడానికి కాదన్న సంగతి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలి రానా రమేష్ కుటుంబానికి ఉద్యోగం ఇస్తామని చెప్తున్నా కాంగ్రెస్ నాయకుల్లారా జీవో కాపీ చూయించగలుగుతారా మీరు ఆ కుటుంబానికి న్యాయం జరగాలన్నదే మా బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం తప్ప రాజకీయం చేయాల్సి న అవసరం మాకు లేదు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ బాబు గురించి తప్పుడు ప్రచారం చేస్తూ పబ్బం కడుపుకొని



సీతక్క దగ్గర హీరోలు కావాలని చూస్తున్నారు కానీ లక్ష్మణ్ బాబుని విమర్శిస్తే గొప్పోళ్ళ అనుకోవటం వాళ్ళ పగటి కల మాత్రమే ఏటూరు నాగారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇరుస వడ్ల వెంకన్న అబద్ధపు ప్రచారం చేస్తున్నాడు కేటీఆర్ మేడారానికి ఎప్పుడు వచ్చాడు ఎప్పుడు 10,000 మందికి భోజనం చేయడం అని చెప్తే 2000 మందికే లక్ష్మణ్ బాబు చేశాడు దాన్లో డబ్బులు మిగిలించుకున్నాడని అసత్యపు ఆరోపణలను చేస్తున్న ఇరసవడ్ల వెంకన్న దాన్ని నువ్వు నిరూపించగలుగుతావా లేకుంటే ప్రజలు నిన్ను తరిమి కొట్టే రోజులు వస్తాయని గుర్తుంచుకో తస్మాత్ జాగ్రత్త అని తాటి కృష్ణ హెచ్చరించారు. వెంకన్న నీ అర్హత నీవేంటో నీవు చేసే పనులు చేస్తున్నావో ఏటూర్ నాగారం ప్రజలందరికీ తెలుసు లక్ష్మణ్ బాబుని విమర్శించే స్థాయి నీది కాదు అదే లక్ష్మణ్ బాబు దగ్గర ఎన్నోసార్లు సహాయాన్ని తీసుకున్న వ్యక్తివి నీవు కాదా ఒకసారి నీ గుండెల మీద చేయి వేసుకొని ఆలోచన చేయి ఎన్నోసార్లు ఆపదలో ఆదుకున్న ఆపద్బాంధవుడు అనే సంగతి మరిచిపోయి తల పొగరు గర్వంతో మాట్లాడుతున్నావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే నీకు తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందనే సంగతి గుర్తుంచుకో కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఈ నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాలతో ఆదివాసి ప్రజలతో కలగలసి ఉంటూ అనేక సత్సంబంధాలు ఉన్నాయి ఎవరికి ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి ప్రజల అవసరాలను తీర్చిన ఒక గొప్ప వ్యక్తిగా చూస్తారే తప్ప అవినీతిపరుడు అని ఎవరు అనరు నీది నాలుక తాటి మట్టనా వెంకన్న కాకులమర్రి లక్ష్మణ్ బాబు అవినీతి పరుడు అనడానికి నీకు మనసు ఎలా వచ్చింది? అదే లక్ష్మణ్ బాబు దగ్గర ఎన్నో సందర్భాల్లో ఆర్థిక సాయం పొందినది నిజం కాదా ఏటూరును నాగారం ప్రజలందరికీ అది తెలిసిన విషయమే గుర్తుంచుకో ఇరుస వడ్లవెంకన్న తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు అని తాటి కృష్ణ హెచ్చరించారు లక్ష్మణ్ బాబు తన ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనం చేయకుండా వెళ్లే వాళ్ళు ఎవ్వరూ ఉండరనే సంగతి గుర్తుంచుకో కాంగ్రెస్ పార్టీ నాయకుడా వెంకన్న. లక్ష్మణ్ బాబు ప్రతి ఒక్కరికి అన్నం పెట్టాలనే ఆలోచన వాళ్ళకి ఉంటది తప్ప ఆ అన్నం మీద సంపాదించుకోవాలని ఆలోచన ఉండదు . కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఇంటిలో అనేక సందర్భంలో నువ్వు కూడా అన్నం తిన్నావనే సంగతి గుర్తుంచుకో అయినా నువ్వు విశ్వాసం లేని వాడివి మరొక్కసారి లక్ష్మణ్ బాబు గురించి తప్పుడు ప్రచారం చేస్తే సహించే లేదు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కాకులమర్రి లక్ష్మణ్ బాబుకి బహిరంగ క్షమాపణ చెప్పాలి లేకుంటే ఏటూరు నాగారం ప్రజలు నిన్ను వదిలిపెట్టరని సంగతి గుర్తుంచుకో... వీలైతే ప్రజలకు సేవ చేయండి కానీ చౌకబారు విమర్శలు చేయకండి.

## డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు.

### మంగపేట ఏప్రిల్5, ప్రభాత వార్త.

తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత మాజీ ఉప ప్రధాని, దళిత వర్గాల ఆశాజ్యోతి, సమతావాది, శ్రీ స్వర్గీయ డా. బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, అంబేద్కర్ విగ్రహ ధాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల గౌరవ సలహా దారులు, బండ జగన్ మోహన్ రెడ్డి, అయ్యోరి యానయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, హాజరై మాట్లాడు తూ దళిత జాతిలో పుట్టిన బాబు జగ్జీవన్రామ్ కార్మిక చట్టాల రూపకర్తగా,వివిధ శాఖ లలో మంత్రిగా, భారత దేశ ఉప ప్రధానిగా ఏదగడం చాలా గొప్ప విషయమని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని, ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింగారావు, తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల నాయకులు దాసరి ఎల్లన్న, రవి, గాజర్ల రాజు, బూర్గుల సతీష్, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, పాల్గొన్నారు.



## జయశంకర్ వార్త

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### ..40 మందికి వైద్య పరీక్షలు. ..డాక్టర్ లావణ్య.



**చిట్యాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ని గ్రామపంచాయతీ ఆవరణలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి, కంటి పొరలు ఉన్న 15 మందిని శస్త్ర చికిత్సల కోసం రిఫర్ చేసినట్లు డాక్టర్ లావణ్య తెలిపారు. గ్రామస్తులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య అన్నారు. శిబిరంలో వార్డు సభ్యుడు తౌటం నవీన్,మాజీ ఎంపీటీసీ గుర్రపు సునీత తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్‌లో బాబు జగ్జీవన్ రామ్ ఘనంగా జయంతి వేడుకలు...

### మహాదేవపూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలో భారత మాజీ ఉపప్రధాని, సామాజిక సమరయోధుడు బాబుజీ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఏప్రిల్ 5న స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. దేశ రక్షణ, వ్యవసాయ రంగాల్లో బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అజరామరమని కొనియాడారు. 1971 యుద్ధ విజయానికి ఆయన నాయకత్వం స్ఫూర్తి ఇచ్చిందని, హరితవిప్లవానికి మూలకారణమని పేర్కొన్నారు. మహాదేవపూర్ సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్, ఉపసర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్, వార్డు సభ్యులు నల్లబుగ్గ సమ్మయ్య, కొండపల్లి రాములు, గడ్డం స్వామి, చంద్రశేఖర్, అస్టార్ కురేశి, ఎండి నయుం లింగాల రామయ్య, మెరుగు లక్ష్మణ్, తారాచంద్, కుంభం పద్మ, సముద్రాల తిరుపతి, వెన్నంపల్లి మహేష్, ఎండి అక్రమ్ షంషీర్, పంతకాని శ్రీనివాసు, దళిత సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చేతి పంపుకు మరమ్మత్తులు...



**మహాదేవపూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** మహాదేవపూర్ మండలం చంద్రుపల్లిలో గత కొన్ని సంవత్సరాలుగా చేతి పంపు త్రాగునీటి బోరింగ్ పాడు కాగా విద్యుత్ లేని సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇట్టి సమస్యని సర్పంచ్ గుర్సింగ బాపు ఆదివారం చేతి పంపుకు మరమ్మత్తులు చేపించి, నీటి సమస్యని పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోమాస సంతోష్, సిబ్బంది జగదీశ్, సమ్మయ్య, రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రాం ఆశయాలను కొనసాగించాలి

## -జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

బాబు జగ్జీవన్‌రాం ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. ఆదివారం షెడ్యుల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రాం 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ దేశానికి కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా విశేష సేవలు అందించారన్నారు. పట్టుదలతో సాధన చేస్తే విజయం సాధ్యమవుతుందని నిరూపించిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్‌రాం అని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని అన్నారు. అంతకుముందు పట్టణంలోని రైల్వేస్టేషన్



సమీపంలో వివిధ సంఘాల ప్రతినిధులు, ఆర్డీవో, జిల్లా అధికారులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి, జిల్లా అధికారులు శ్రీనివాసరావు, దేశిరాం నాయక్, సబిత, రాజేంద్రప్రసాద్, ఆర్డీవో కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్లు, గుగులోతు కిషన్‌నాయక్, ఆయా కులసంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## హెల్మెట్‌తో సురక్షిత ప్రయాణం

గార్ల,ఏప్రిల్5,ప్రభాతవార్త:



హెల్మెట్ ధరించి ప్రయాణం చేసే ద్విచక్ర వాహనదారుల ప్రయాణం సురక్షితమని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ తనిఖీ కార్యక్రమంలో డిఎస్పి పాల్గొని పరిశీలించి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులందరు విదిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. రానున్న రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి పోలీస్‌శాఖ సిద్దంగా ఉందని దీనికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్, ఎస్సై సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మహబూబాబాద్ క్రైమ్,ఏప్రిల్5,ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో ఒ మహిళ మృతిచెందిన సంఘటన ఆదివారం జిల్లాలోని కురవి మండలం చేపూరి గూడెం రహదారిపై చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నగూడూరు మండలం మేగ్య తండాకు చెందిన భూక్య శిరీష(30) తమ గ్రామం నుండి మహబూబాబాద్‌కు ద్విచక్ర వాహనంపై భర్త నరేందర్‌తో కలసి వస్తున్న క్రమంలో చేపూరి గూడెం సమీపంలో రోడ్డుపై కారు ఆగి ఉండగా కారు డోర్ తీయగా అదే సమయంలో అటుగా వచ్చిన ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనం వెనుక ఉన్న శిరీష కిందపడగా తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడికక్కడమే మృతిచెందింది. మృతురాలికి ఒక చిన్నబాబు ఉన్నాడు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

-ఎస్సై ప్రవీణ్‌కుమార్

చిన్నగూడూరు,ఏప్రిల్5,ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు విదిగా హెల్మెట్ ధరించాలని చిన్నగూడూరు ఎస్సై ప్రవీణ్‌కుమార్ అన్నారు. జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాల మేరకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రయాణ సమయాల్లో హెల్మెట్ ప్రత్యేకతను వివరిస్తున్నారు. ఆదివారం మండలంలోని జయ్యారం క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలో భాగంగా వాహనదారులు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించారు.

## టిడిపి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాంకు నివాళులు

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్5,ప్రభాతవార్త:



భారత దేశ మాజీ ఉపప్రదాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రాం 119వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం తెలుగు దేశం జాతీయ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచందర్‌రావు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు కేంద్ర క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేసి అణగారిన వర్గాల అభ్యున్నతికై నిరంతరం పోరాడాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటనారాయణ, ప్రేమ్‌చంద్ వ్యాస్, బొమ్మ వెంకటేశ్వర్లు, వెంకన్న, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

చిన్నగూడూరు,ఏప్రిల్5,ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన షేక్ ముస్తాఫా,సుల్తానా కుమారుడు షేక్ అజిత్ ఆసియాల వలీమాకు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ పాషా, అయూబ్‌పాషా, దారాసింగ్, శ్రీను, యాదగిరి తదితరులు ఉన్నారు.



## బాబు జగ్జీవన్‌రాం సేవలు మరువలేనివి

-టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్5,ప్రభాతవార్త:



బాబు జగ్జీవన్‌రాం సేవలు మరువలేనివని టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ అన్నారు. ఆదివారం బాబుజగ్జీవన్‌రాం 119వ జయంతిని పురస్కరించుకొని స్థానిక జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రాం బీహార్‌లోని సన్నకారు, దళిత రైతు కుటుంబంలో జన్మించి సంఘసంస్కర్తగా, రాజకీయవేత్తగా అనేక పదవులను అదిరోహించాడన్నారు. రవాణా, కమ్యూనికేషన్లు, వ్యవసాయ, రైల్వే, ఫుడ్, రక్షణ శాఖలకు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారన్నారు. 50సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యులుగా ప్రపంచ రికార్డు నెలకొల్పి దేశంలో అత్యధిక కాలం పాటు కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో రజినికాంత్, రవినాయక్, బాబు, దిలీప్, శివ, శ్రీధర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ల డిమాండ్లు తీర్చకపోతే సమ్మెబాట

బయ్యారం,ఏప్రిల్5,ప్రభాతవార్త:

విద్యుత్‌శాఖలో అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారికి తగినంత గుర్తింపు లేదని విద్యుత్‌శాఖలో ఆర్టిజన్స్‌కు ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్‌తో కూడిన కన్వర్షన్ వర్తింప చేయాలని టివిఏఈ జెఎసి జిల్లా చైర్మన్ అశోక్ డిమాండ్ చేశారు. అలాగే అన్మాడ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి విలీనం చేసుకోవాలని స్పాట్ బిల్డర్స్‌ని 30రోజుల పని దినాలుగా వేతనం కల్పించాలని అలాగే వివిధ కారణాల వలన ఆర్టిజన్స్ కాకుండా మిగిలి పోయిన వారిని ఆర్టిజన్స్‌గా గుర్తించాలన్నారు. గత నెల 26,30తేదీల్లో డివిజన్ కార్యాలయం ముందు ధర్నా, ఏప్రిల్ 2న వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించడం లేదని, ఏప్రిల్ 7న ఎన్‌పిడిసిఎల్ కార్యాలయ ఆవరణలో మహా దర్నా, 8న నిర్వహించే సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మసూద్‌పాషా, వెంకటేశ్వర్లు, సారంగపాణి, సురేష్, ఏలేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా సుమన్‌రెడ్డి ఏకగ్రీవం

బయ్యారం,ఏప్రిల్5,ప్రభాతవార్త:



బయ్యారం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో 348/2021రిజిస్ట్రేషన్ గల ప్రెస్‌క్లబ్ కార్యాయలంలో సీనియర్ జర్నలిస్టు నాయిని ఇంద్రారెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మూడవ సారి ప్రెస్‌క్లబ్ అధ్యక్షునికిగా వార్త విలేఖరి సంకపల్లి సుమన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దారావత్ వెంకట్రామ్, ఉపాధ్యక్షునిగా బానోత్ స్వామి, సహాయ కార్యదర్శిగా చామర్తి వినయ్‌కుమార్, కోశాధికారిగా భూక్య మంగుతో పాటు గౌరవ సలహాదారులుగా షేక్ జిలాని, నాయిని ఇంద్రారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన ప్రెస్‌క్లబ్ కమిటీకి షేక్ యూసఫ్‌పాషా, రామసహాయం ప్రకాష్‌రెడ్డి, కేస మునిందర్, పాముల విద్యాసాగర్, సపవత్ సంతోష్, కపిల్, సంపత్‌యాదవ్‌లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని విధాలుగా అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. తనను క్లబ్ అధ్యక్షునిగా ఏక్రగీవంగా ఎన్నుకున్న క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పోలీస్ కళాజాతతో సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం

మరిపెడ,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:



పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని ఉల్లెపల్లి గ్రామంలో శనివారం రాత్రి కళాజాత ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించి సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. మూఢనమ్మకాలు, మహిళలపై అత్యాచారాలు, వేదింపులు, డయల్ 100సేవలు ప్రాముఖ్యత వంటి సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా గృహాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భద్రతను పెంపొందించుకోవచ్చని, సైబర్ నేరాలు, గంజాయివినియోగం, ఆన్‌లైన్ గేమింగ్ వలన కలిగే ప్రమాదాలు, మహిళలు, చిన్నారులకు సంబందించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలమ్మ, వెంకన్న, వారునడ సభ్యులు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, కానిస్టేబుళ్లు రవితేజ, గణేష్, స్వామి, కళాజాత బృందం సతీష్, తిరుపతి, ప్రవీణ్ తదతరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో బోరు వేయించిన సర్పంచ్ మీటూ నాయక్

### హర్షం వ్యక్తం చేసిన రూప్లా తండా వాసులు

*ఇనుగుర్తి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండలం రాము తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రూప్లా తండాలో గత కొంతకాలంగా ప్రజలను వేధిస్తున్న త్రాగునీటి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. వేసవి దరిచేరుతున్న నేపథ్యంలో తండా ప్రజలు పడుతున్న నీటి కష్టాలను స్థానిక సర్పంచ్ భూక్య మీటూ నాయక్.. ఎమ్మెల్యే మురళీ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను వెంటనే అర్థం చేసుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని, తక్షణమే నిధులు మంజూరు చేశారు. ఎమ్మెల్యే మంజూరు చేసిన ఈ నిధులతో ఆదివారం నాడు రూప్లా తండాలో నూతనంగా బోరుబావిని వేయించారు.. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. రూప్లా తండా ప్రజల త్రాగునీటి ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగానే ఆయన సానుకూలంగా స్పందించారని, తక్షణమే నిధులు మంజూరు చేసి తండా ప్రజల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యేకు తండా ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా తండాలో మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు తండా ముఖ్యులు, నాయకులు బానోత్ నిమ్మ, ధరావత్ వెంకన్న, నూనావత్ నరేష్, ధరావత్ కిష్టు, బానోత్ సోమన్న, ధరావత్ నరసింహ, బానోత్ వెంకన్న, వాంకుడోత్ భీక్యా తదితరులతో పాటు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



## యాదవ్ యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### ప్రారంభించిన స్థానిక సర్పంచ్ రాయిలి భవాని శేఖర్

*ఇనుగుర్తి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:*

రోజురోజుకూ పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా, ఎండ వేడిమికి అల్లాడిపోతున్న ప్రజలు మరియు బాటసారుల దాహార్తిని తీర్చడానికి యువత ముందుకు రావడం ఎంతో అభినందనీయమని స్థానిక సర్పంచ్ రాయిలి భవాని శేఖర్ అన్నారు. ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామంలోని స్థానిక రాజీవ్ సెంటర్ వద్ద యాదవ్ యంగ్ స్టార్ యూత్ అధ్యక్షుడు జక్కుల కృపాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం నాడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్లటి మంచినీటిని పంపిణీ చేసి సర్పంచ్ మాట్లాడుతూ..మండుతున్న ఎండల్లో ప్రయాణికులకు, చిరు వ్యాపారులకు, కూలీలకు గుక్కెడు నీళ్ల దొరకడం ఎంతో అవసరం. జలదానం మహాదానం అన్న నానుడికి తగ్గట్లుగా, సామాజిక బాధ్యతతో యాదవ్ యంగ్ స్టార్ యూత్ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని, గ్రామంలోని యువత ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పేర్కొన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లం ఐలయ్య, గ్రామ వార్డు సభ్యులు, యాదవ్ యంగ్ స్టార్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మరియు యువకులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ముదిరాజ్ యువజన సంఘం బాసట

### అర క్వింటా బియ్యం అందజేసిన నాయకుడు మల్లం అజయ్

*ఇనుగుర్తి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ కార్యకర్త పొన్నం సుధాకర్ ఇటీవలే అకాల మరణం చెందగా ఆదివారం నాడు కోమటిపల్లి ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులు మల్లం అజయ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శి ంచారు. ఈ సందర్భంగా సుధాకర్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా ముదిరాజ్ యువజన సంఘం తరపున అర క్వింటా (50 కిలోల) బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మల్లం అజయ్ మాట్లాడుతూ... చిన్న వయసులోనే సుధాకర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఆయన లేని లోటు వారి కుటుంబానికి తీర్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబానికి తమ ముదిరాజ్ యువజన సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు పిట్టల అనిల్, కర్నె శ్రీకాంత్, నీలం ప్రభాకర్, మల్లం సాయి, మొగిలి రమేష్, ఓర ప్రభాకర్, పిట్టల సాయి తదితర యువకులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు

*భీమదేవరపల్లి: ఏప్రిల్ 5 (ప్రభాత వార్త)*

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద మండల మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగురు రాజు మాట్లాడుతూ మాజీ ఉప ప్రధానిగా అణగారిన కులాలకు ఎన్నో సేవలు అందించడం జరిగిందని ఆ రోజుల్లో ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీలకు బియ్యం కూడా పంపిణీ చేయడం అదే విధంగా కేంద్రంతో మాట్లాడి శ్రమజీవులకు లేబర్ కార్డు ఇచ్చి వారికి ఏమైనా ప్రమాదం జరిగిన కార్మికుల కుటుంబ సభ్యుల కు దవఖాన ఖర్చుల కింద కొంత ఆర్థికంగా సహాయం చేయాలని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్మికులు ప్రమాద బీమా కల్పించాలని ఎంతో కృషి చేశారు అప్పుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్ 10 సంవత్సరాలు రాసిన తరుణంలో 10 సంవత్సరాలు ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ ఉంటే కూడా ఆర్థికంగా బలపడలేదని ఆర్థికంగా బలపడేదాకా ఆయన కృషి చేశానని అన్నారు. మహానుభావుడే మన డాక్టర్ బాబు జగజీవన్ రావు ఇంకా మన దేశానికి అందించిన బాబు జగజీవన్ రావు స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త ,రాజకీయవేత అతను బాబుజీవిగా ప్రసిద్ధించాడు, భారత పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడు. ఈ కార్యక్రమం అనంతరంముల్కనూర్ సుధాకర్ నర్సింగ్ హోమ్ హాస్పిటల్లో పేషెంట్లకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ , మాజీ సర్పంచ్ వంగ రామచంద్రం, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ,అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మాడుగుల ఈశ్వరయ్య ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, వంగర అంబెద్కర్ సంఘం అధ్యక్షులు గజ్జల సురేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల చక్రపాణి, రేణిగుంట్ల బిక్షపతి, ప్రేమ్ రాజ్ బొల్లంపల్లి కాంతారావు, తూముల సదానందం, బొల్లంపల్లి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## ఇనుగుర్తి మండలంలో ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

### బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్న నాయకులు

*ఇనుగుర్తి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:*

భారతదేశ తొలి దళిత ఉప ప్రధాని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఇనుగుర్తి మండల కేంద్రంతో పాటు చిన్ననాగారం గ్రామంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను, సమసమాజ స్థాపన కోసం ఆయన కన్న కలలను ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో స్థానిక సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న (108) ఆధ్వర్యంలో సంఘ నాయకులు, సభ్యులు నివాళులర్పించారు. మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఇనుగుర్తి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెడుపాక యాకన్న ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో సర్పంచ్ చెడుపాక సుజాత యాకన్న పాల్గొని మాట్లాడుతూ.. దేశానికీ, దళిత వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మాంకాలి రామ్ సలీమ్, కోశాధికారి గోపందాస్ కృష్ణ, చీన్య తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్, దిశా కమిటీ మెంబర్ గుజ్జునూరు బాబురావు, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి సంఘ నాయకులు బేతమల్ల చంద్రయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి అశోక్, వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్, గాడుదుల రాజాలు, బీజేపీ జిల్లా నాయకులు పోలెపాక వెంకటేశ్వర్లు, గుజ్జునూరి వెంకన్న (గడ్డం), గుజ్జునూరి వెంకన్న, పప్పుల వెంకన్న (టీచర్), బూర రజినీకాంత్, మల్లెపాక రమేష్, పప్పుల యాకయ్య, మంకాళి యాకయ్య, చీదురు రాము, తమ్మడపల్లి పవన్, పడాల కుమార్, పసునూరి జంపయ్య, గుజ్జునూరి అనిల్ కుమార్, ఇసంపల్లి జానీ, వల్లంల మురళి, చిన్నాల ప్రశాంత్, చెడుపాక రఘు, తమ్మడపల్లి వెంకట సాయిలు, నరేష్, భూపతి భరణి, చిట్టిమల్ల అశోక్, మోటమారి సాయికిరణ్, దేవులపల్లి కిరణ్ లుహాజరయ్యారు. చిన్ననాగారం గ్రామంలో.. ఉపసర్పంచ్ తుమ్మనపెల్లి సతీష్, వార్డ్ మెంబర్లు ముత్యాల సోమక్క వెంకన్న, గుండాల మంగమ్మ ధర్మయ్య, బైరు వినయ్, చెడుపాక సురేష్ తో పాటు గ్రామ పెద్దలు బైరు వెంకటయ్య, బైరు శ్రీను, తిరుమల్ రెడ్డి, డిష్ వెంకన్న, నాయిని కొమురయ్య, చెడుపాక వెంకన్న, చెడుపాక దర్గయ్య, గుండాల దర్గయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





## సత్వర న్యాయం కోసం ఆన్‌సైట్ ఎఫ్ఆర్ఐ

*గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

భాధితులకు సత్వర న్యాయం అందించాలన్న లక్ష్యంతో పోలీసుశాఖ అమలు చేస్తున్న ఆన్‌సైట్ ఎఫ్ఆర్ఐ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ నేతృత్వంలో అమలు చేస్తున్న ఈ కార్యక్రమానికి గూడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో కూడా శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దీని వల్ల పోలీసుల సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయన్నారు. పోలీస్‌స్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్న ఫిర్యాదు దారులు ఈ ఆన్‌సైట్ ఎఫ్ఆర్ఐ విధానాన్ని ఉపయోగించుకోవచ్చన్నారు. మండలంలోని గుండెంగ గ్రామంలో ఓ కేసుకు సంబంధించి నేరుగా ఫిర్యాదుదారు వద్దకే వెళ్లి అక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌సైట్ ఎఫ్ఆర్ఐ నమోదుకు సంబంధించిన కేసుల వివరాలను తెలిపారు. మహిళలు, చిన్నారులపై నేరాలు జరిగినపుడు, లైంగిక నేరాలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి సంఘటనలు, ఆస్తి సంబంధిత నేరాలు, వృద్ధులపై వేధింపులు, వరకట్నం, బాల్య వివాహం, ర్యాగింగ్ వంటి ప్రత్యేక చట్టాల కింద నమోదయ్యే కేసులకు సంబంధించి ఆన్‌సైట్ ఎఫ్ఆర్ఐ విధానం ఉపయోగించుకోవచ్చన్నారు. ప్రత్యేకించి మహిళలు, వృద్ధులు, దూర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. దీని ద్వారా ఎఫ్ఐఆర్ నమోదులో సమయం ఆదా చేయడంతో పాటు నేరాలపై వేగంగా చర్యలు తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రజలు దీనిని గమనించి ఆన్‌సైట్ ఎఫ్ఆర్ఐ విధానాన్ని మండలంలో విజయవంతం చేయాలని ఎస్ఐ కోరారు.



## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**సర్పంచ్ డా" చిర్ర యాకాంతం గౌడ్**

*నెల్లికుదురు ఏప్రిల్ 5 ప్రభాతవార్త :*

గ్రామస్తుల సౌకర్యం కోసం అన్ని రకాల సేవలను అందుబాటులోకి తెచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ సర్పంచ్ డాక్టర్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు ఆదివారం ఆయన మాట్లాడుతూ తనను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన గ్రామస్తుల కనీస అవసరాలను తీర్చడం తన బాధ్యత అని అందులో భాగంగానే వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు గెలిచిన కొద్దికాలంలోనే గ్రామ పొలిమేరల వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించడం జరిగిందని గ్రామంలో



అంతర్గత రోడ్లు, సైడ్ కాలువలు మరమ్మత్తు చేపించామని దోమల నివారణకు మూడుసార్లు ఫాగింగ్ చేపించడం జరిగిందన్నారు ఆరో వార్డులో రూ" ఐదు లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టామని గ్రామస్తులకు కూరగాయలు ఇతర నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండే విధంగా గతంలో ఎన్నడు లేని విధంగా నూతనంగా సంత (అంగడి ) ఏర్పాటు చేశామని తెలిపారు ఈ సంత ఏర్పాటు ద్వారా గ్రామంలో మహిళలు ఇతర గ్రామాలకు వెళ్లి సరుకులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగా నిలుపుతూ ఎనిమిది ఉత్తమ అవార్డులు అందుకోవడం జరిగిందని రాబోవు ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్టు తెలిపారు ఈ సందర్భంగా ఆయన వెంట వార్డు సభ్యులు బొల్లు మురళి, జెల్ల పరిశరాములు, బొమ్మన బోయిన స్వరూప, పిడుగు అనంతలక్ష్మి నాయకులు ఉన్నారు

## హిందు సంస్కృతి రక్షణకు సంఘటితం కావాలి.

**ఏలూరు పిఠాధిపతి పరిపూర్ణానంద సరస్వతి.**

*బయ్యారం,ప్రభాత వార్త,ఏప్రిల్ 5.*

హిందూ సంస్కృతి ని కాపాడుతూ సమాజ కల్యాణానికి హిందువులందరూ సంఘటితంగా కావాలని ఏలూరు పిఠాదిపతి పరిపూర్ణానంద సరస్వతి పిలుపునిచ్చారు.ఆదివారం బయ్యారం మండల కేంద్రంలో క్రీడామైదానంలో హిందూ సమ్మేళన కార్యక్రమం పెద్దినేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూఢనమ్మకాలను వదిలేసి మతం మారిన హిందూ బంధు వులందరినీ తిరిగి పునరాగమనం చేయడానికి కృషి చేయాల న్నారు. విశ్వహిందు పరిషత్ కార్యవర్గ సభ్యుడు లక్ష్మణా చార్యులు మాట్లాడుతూ కాకతీయుల పౌరుష పరాక్రమాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రతి కుటుంబం హిందూధర్మ విలువలను పాటించాలని సూచించారు.సమాజంలో జరుగుతున్న వికృతులను చర్చించి అటువైపునకు వెళ్లకుండా నేటి తరాలనుకాపాడుకోవాలని సుదర్శన చార్యులు పేర్కొన్నారు.ప్రతి ఇంటి నుంచి హిందూ ధర్మ రక్షణకు కదలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ శాంతి, తుమ్మల శ్రీనివాస్ రావు, బీజ్జా కనకయ్య,పృథ్వీ రాజ్,ఇంద్రారెడ్డి,సుమన్ రెడ్డి,కనకరావు పాల్గొన్నారు.



## పెంబర్తిలో పేకాటరాయుళ్ల అరెస్ట్

*జనగామ టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :*

జనగామ మండలం పెంబర్తి గ్రామపరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్న



8మందిని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్ తరలించినట్లు సీఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు పెంబర్తిలో పేకాట ఆడుతున్నారన్న విషయం తెలుసుకున్న సీఐ సత్యనారాయణరెడ్డి ఎస్ఐ భరత్ పోలీసు సిబ్బందిని పెంబర్తికి పంపించి దాడులు నిర్వహించి 8మంది పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. ఈసందర్భంగా వారివద్ద నుండి సుమారు రూ.6,200నగదు, ప్లేయింగ్ కార్డులు, ఏడు మొబైల్ ఫోన్లు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్టు తెలిపారు.

## జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి

*నెల్లికుదురు ఏప్రిల్ 5 ప్రభాతవార్త:*

భారత ఉప ప్రధానిగా 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఉత్తమ పార్లమెంటేరియన్ గా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి అని స్థానిక ఎస్సై రమేష్ బాబు అన్నారు ఆదివారం జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విశ్రాంతిభవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ కొనియాడారు ఏప్రిల్ వీ5 19వీ8 సంవత్సరంలో బీహార్ లోనిబోజ్ పురి జిల్లా చాంద్వా గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన ఆయన బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యా అభ్యసించారని గాంధీ స్ఫూర్తితో స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని 1940లో సత్యాగ్రహం చేసి జైలుకు వెళ్లారన్నారు 1935లో ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ స్థాపించి అంటరానితనంపై పోరాటం చేశారని నెహ్రూ ఇందిరా గాంధీ మంత్రివర్గంలో అనేక మంత్రి పదవులు చేసిన ఘనత ఆయనకు ఉందన్నారు 1977 79 మధ్య కాలంలో భారత ప్రభుత్వంలో ఉప ప్రధానిగా ఆయన పనిచేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు హెచ్ వెంకటేశ్వర్లు, యాసం రమేష్, వెంకటేష్, సోమ నరసయ్య,బాబు గౌడ్, గుట్టయ్య, కడారి ఐలయ్య, తుళ్ల వెంకన్న, నరేందర్ కుమార్, మహేందర్, దాసరి ప్రకాష్,వివేక్, శ్రీధర్, మల్లేష్, చిరంజీవి, అశోక్ పాల్గొన్నారు






## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు టీ షర్టు పంపిణీ

*కేసముద్రం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

కేసముద్రం మండలం కొత్తూరు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం రెండవ రోజు కార్యక్రమం




ఆదివారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సారంపల్లి దేవేంద్ర మోహన్ రెడ్డి తన సొంత డబ్బు రూ.10 వేలు వెచ్చించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రత్యేకంగా రూపొందించిన టీషర్టును అందజేసి వారి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ పీఓ డా. జి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామంలోని వీధులను శుభ్రం చేశారు. పారిశుద్ధం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు ఉదయ్, రుషికేశ్ రెడ్డి, అధ్యాపకులు ప్రవీణ్, రవి, రాజు, మున్ని, రమాదేవి, మంజుల, సలీం పాల్గొన్నారు.

## వృద్దురాలు అదృశ్యం

*గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన దారావత్ కాంతమ్మ (60) అనే వృద్దురాలు నాలుగు రోజుల క్రితం కనిపించకుండా పోయినట్లు ఆమె కూతురు ఉష ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. కాంతమ్మ హైదరాబాద్‌లోని మియాపూరు ప్రాంతం నుండి గత నెల 31న తీగలవేణికి చేరుకొని అక్కడి నుండి అదేరోజు బ్యాంకులో పని ఉందని ఆమె సోదరుడితో ద్విచక్రవాహనంపై గూడూరుకు బయలుదేరి వెళ్లిందని, అక్కడ బస్టాండ్ వద్ద దిగిన కాంతమ్మ ఆ తర్వాత ఎక్కడికి వెళ్లిందో తెలియలేదని, ఆమె వద్ద ఉన్న మొబైల్ ఫోన్ కూడా స్విచ్ఆఫ్ అవడంతో ఫోన్ ద్వారా కూడా సంప్రదించలేకపోయామని, ఆ తర్వాత ఆమె ఆచూకి కోసం ప్రయత్నించినప్పటికీ ఎక్కడా కనిపించలేదని ఇనుగుర్తి మండలం పెద్దతండాకు చెంది ఆమె కూతురు ఉష తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్ పరామర్శ

*గూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త*

మండలంలోని గోవిందాపురం గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు కన్నూరి మల్లిఖార్జున్, రాజ్యాతండాకు చెందిన కొర్ర నర్సింహ, పడమటితండాకు చెందిన భూక్య విజయలు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా ఆదివారం నాడు ఆయా కుటుంబాల వారిని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ కలిసి పరామర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# అమ్మో.. ఆ రోడ్డుపై ప్రయాణమా

**దుమ్ము, ధూళితో నానావస్థలు**

**పట్టించుకోని అధికారులు**

**పరకాల ఫోర్ లైన్ రహదారి పనుల్లో అలసత్వం**

**వాహనాలకు అడ్డంగా రాళ్లు, మట్టి కుప్పలు**

**సూచిక బోర్డులు, హెచ్చరికలు లేకుండానే పనులు**





నడికూడ,ఏప్రిల్ 05 (ప్రభాతవార్త)

:పరకాల ఎర్రగట్టుగుట్ట రహదారి నిర్మాణ పనుల్లో అలసత్వం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్నది. పనులు ప్రారంభమై దాదాపు ఏడాది కావొస్తున్నా పనుల నిర్వహణ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. సరైన సూచిక బోర్డులు, హెచ్చరికలు లేకపోవడంతో గతంలో ద్విచక్రవాహనదారులు మృత్యువాతపడ్డారు. పలువురు గాయపడ్డారు.ఆ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే దుమ్ము, ధూళితో చచ్చిపోతున్నాం అంటూ వాహనదారులు, ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. 'మా ఓట్లు అయితే కావాలిగాని మా బాగోగులు పట్టించుకోరా' అంటూ పాలకుల తీరుపై జనం దుమ్మెత్తిపోస్తున్నారు. ఇదీహన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం లోని సీతారాంపురం నుండి నడికుడ మండలంలోని కౌకొండ ధర్మారం కంటాత్మకూర్ వరకు రోడ్డు దుస్థితి. పరకాల ఎర్రగట్టుగుట్ట ఆర్అండ్బి రోడ్డులో సీతారాంపురం నుంచి కంటాత్మకూర్ వరకు రోడ్డు విస్తీర్ణత పనులు జరుగుతున్నాయి.పలుచోట్ల అత్యంత దారుణంగా తయారైంది. ఈ రోడ్డుపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకల సాగిస్తాయి. అధికారులు రోడ్డును అభివద్ధి చేసే క్రమంలో రోడ్డును తిరగేసి వదిలేశారు. దీంతో రోడ్డుపై వాహనాల రాకపోకల సమయంలో దుమ్ము, ధూళి భారీగా ఎగసిపడుతూ పాదచారులు, ద్విచక్ర వాహనదారులపై పడుతుంది. దీంతో ఈ ప్రాంతంలో జనం దుమ్ము, ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గగ్గోలు పెడుతున్నారు. నెలలు తరబడి రోడ్డుపై గ్రావెల్ వేసి వదిలేసిన కాంట్రాక్టర్ ఆర్అండ్బి అధికారులు నిరక్ష్యం వహించడంపై జనం మండిపడుతున్నారు. ముఖ్యంగా కౌకొండ క్రాస్ ధర్మారం,కంటాత్మకూర్ సెంటర్లలో నిత్యం ప్రయాణికులతో, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులతో రద్దీగా ఉంటుంది. ప్రయాణికులు, విద్యార్థులు బస్సుల కోసం వేచి ఉండే సమయంలో రోడ్డుపై వెళ్లే వాహనాలతో దుమ్ము లేచి వారిపై పడుతోంది. దుమ్ము రేగడం వల్ల కళ్లల్లో పడి పలుసార్లు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కంటాత్మకూర్ ధర్మారం సెంటర్లోని దుకాణాలు, నివాస గృహాలు దుమ్ము ధూళితో నిండిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై విస్తీర్ణత పనులు జరుగుతున్న ప్రదేశంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తూ వాటర్ క్యూరింగ్ చేసి దుమ్ము, ధూళి నుంచి తమను కాపాడాలని వాహనదారులు,గ్రామస్తులు అధికారులను ముక్తకంఠంతో కోరుతున్నారు

### 22 కి.మీలు.. రూ.65 కోట్లు

పరకాల నుంచి సీతారాంపురం మీదుగా వెల్లంపల్లి క్రాస్, కౌకొండ క్రాస్ ధర్మారం కంటాత్మకూర్, గూనిపర్తి, అంబాల, నాగారం క్రాస్ పెంబర్తి క్రాస్,గ్రామాలను తాకుతూ ఎర్రగట్టుగుట్ట వరకు ఫోర్ లైన్ రహదారిని నిర్మిస్తున్నారు. 22 కిలోమీటర్ల నిడివి గల ఈ రహదారి నిర్మాణానికి రూ.65 కోట్లు కేటాయించారు. పనుల్లో వేగం కనిపిస్తున్నప్పటికీ నిబంధనలను మాత్రం గాలికొదులుతున్నారు. పనుల్లో నిరక్ష్యం కారణంగా నిండు ప్రాణం బలికాక ముందే మేల్కోవాల్సిన అవసరం ఉంది. నిరంతరం ఈ రహదారిపైనే ప్రయాణించాల్సిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,హుజరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, సైతం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం లేకపోలేదు.

# ఆర్టీసీ వరంగల్ రీజనల్ కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్**

ఏప్రిల్ 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ మంచి పార్లమెంటేరియన్ అని, భారతదేశ ప్రజలకు మంచి సేవలు అందించాలని, పార్లమెంట్లో తనదైన శైలిలో ప్రజా సమస్యలపై మాట్లాడి పరిష్కరించే వారిని, ముఖ్యంగా దళిత వర్గానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రీజినల్ చీఫ్ అడ్వైజర్ ఎల్లయ్య తోపాటు, ఏవో ఆఫీస్ సూపర్నెంట్ సురేందర్, ఆర్ ఎం పి ఓ రమేష్. డిప్యూటీ ఆర్ ఎం పిఏ వీరేష్ లతోపాటు ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు, ఏవో సెక్షన్స్ సిబ్బంది, పీవో సెక్షన్ సిబ్బంది. ఆర్ ఎం ఆఫీస్ సిబ్బంది, ఇంజనీరింగ్ సెక్షన్ సిబ్బంది, సెక్యూరిటీ హెడ్ గార్డ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

ఏప్రిల్ 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:దేశ మాజీ ఉప ప్రధాని, భారత స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. మొదటగా హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్స్ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభ చేశారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణాన్ని తన సొంత ఖర్చులతో చేపడతానని తెలిపారు. అనంతరం అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ గార్లతో కలిసి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ పలువురు నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.హనుమకొండలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆయన గొప్పతనాన్ని గుర్తు చేసే అవకాశం లభిస్తుంది. ఈ విగ్రహ నిర్మాణాన్ని నేను వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుని పూర్తి చేస్తాను. మన సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగడం అవసరం. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# నాలుగు లేబర్కోడ్లను రద్దు చేసే వరకు ఉద్యమించాలి



బయ్యారం,ఏప్రిల్5,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలో విజయలక్ష్మి టైల్స్ ఫ్యాక్టరీలో ఐఎఫ్టియు జిల్లా జనరల్ కౌన్సిల్ యాకయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కౌన్సిల్లో టిపిటిఎఫ్ బయ్యారం మండల మాజీ అధ్యక్షులు షేక్ మీరా పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో కార్మికుల పరిస్థితి చాలా దీనమైన స్థితిలో ఉందని, దీనికి కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణమని అన్నారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఆదీనంలో ఉన్న 44కార్మిక చట్టాలలో 15కార్మిక చట్టాలను రద్దుచేసి 29కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా సవరణ చేసిందన్నారు. ఈ కార్మిక చట్టాల సవరణ వలన దేశంలోని అసంఘటిత రంగలో పనిచేస్తున్న 40కోట్లకు పైగా ఉన్న కార్మికులకు తీవ్రనష్టం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. ఎందరో కార్మికుల ప్రాణత్యాగాలతో సాదించుకున్న కార్మిక చట్టాలను సవరణ చేయడం దుర్మార్గమైందని ఎనిమిది గంటల పనిదినాన్ని 12గంటల పనిదినాలుగా కేంద్రప్రభుత్వం చేసిందన్నారు. దేశంలో కార్మిక వర్గం చేసే పోరాటాలకు టీపీటీఎఫ్ పూర్తి మద్ధతు ఇస్తుందని అన్నారు. ఐఎఫ్టియు జిల్లా నూతన కార్యవర్గాన్ని జనరల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యాకయ్య, ఉపాధ్యక్షులు లింగ్య, ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, కోశాధికారిగా శ్రీధర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ రాంసింగ్, షేక్ మదార్, పొమ్మయ్య, భాస్కర్ రెడ్డి, రాంబాబు, వెంకన్న, ఆదినారాయణ, కోటేష్, శంకర్, చుక్కమ్మ, శ్రీకాంత్, అప్పన్న, అలివేలు, పాషా, బూలి, లింగాచారి తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ తాయ్ బజార్ ప్రారంభం

మరిపెడ,ఏప్రిల్5,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటిలో అంగడి(తాయ్బజార్)ను 2026-27సంవత్సరానికి గాను మహ్మద్ వసీమ్ దక్కించుకోగా వారాంతపు సంతసను ఆదివారం మున్సిపల్ చైర్పర్సన్ వీసారపు ప్రగతిశ్రీపాల్రెడ్డి ప్రారంభించారు. సంత ప్రారంభంతో వివిధ వ్యాపార కార్యకలాపాలు ఉత్సాహంగా ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తాయ్బజార్ ద్వారా స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడుతాయని, ప్రజలకు అవసరమైన వస్తువులు ఒకేచోట అందుబాటులో ఉంటాయని తెలిపారు.సంతను సక్రమంగా నిర్వహించేందుకు సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మెరుగు రాము, నీలాలచ్చిరాం, రమేష్, రాములు, కాంగ్రెస్ నాయకులు ఖలీల్, తాజుద్దిన్, మహేష్, కరణ్సింగ్, సర్వర్, వెంకన్న, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ కమిటీ ఎన్నిక

మరిపెడ,ఏప్రిల్5,ప్రభాతవార్త:

మరిపెడ మున్సిపాలి పరిధిలో అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ సమావేశాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనగాం తిరుపతి, ఇస్లావత్ నగేష్ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షులుగా గుండగాని ఉప్పలయ్య, ఉపాధ్యక్షులుగా నాగరాజు, కార్యదర్శిగా శ్రీనివాసచారి, జాయింట్ సెక్రటరీగా వెంకన్న, కోశాధికారిగా చంద్రశేఖర్ లను ఎన్నుకున్నారు. జిల్లా కమాండెంట్గా రమేష్రెడ్డి, పిఆర్ఓగా సునిల్, ఈసీ సభ్యులుగా నాగేశ్వర్రావులు ఎపికైయ్యారు. ఈ కార్యక్రమంలో రమేష్, మునేష్, వెంకటనారాయణ, పరుశురాములు, నవీన్రెడ్డి, ఉపేందర్, సత్య, శ్రీనివాస్గౌడ్, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్రాంజీకి ఘన నివాళులు

గార్ల,ఏప్రిల్5,ప్రభాతవార్త:

భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్రాం జయంతి వేడుకలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణాగౌడ్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధునిగా సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలు అందించి వ్యవసాయ రంగంలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన బాబు జగ్జీవన్రాం సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ వేడుకల్లో కుమార్గౌడ్, యాకుబ్పాషా, శాంతికుమార్, బాబులాల్నాయక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.